


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




6

బల్లెం వీరుడి ప్రదర్శన భేష్
- నీరజ్ చోప్రాకు సీఎం చంద్రబాబు అభినందనలు



## మహిళలకు శుభవార్త

# ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం



- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం
- సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
- హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం
- రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం
- భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం
- కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- సీ.క్యాంపు రైతుబజార్ సందర్శన.. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాటామంతీ
- పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల
- రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన


వివరాలు 2లో..

# ప్రధాని మోదీతో మంత్రి లోకేష్ భేటీ



- యువగళం కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ
- సంతకం చేసి మరపురాని జ్ఞాపకంగా లోకేష్‌కు అందజేసిన మోదీ
- దేవాన్ష్‌ను ఒళ్లో కూర్చోబెట్టుకుని ఆప్యాయంగా మాట్లాడిన ప్రధాని
- రాష్ట్ర పురోగతికి అందిస్తున్న నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపిన లోకేష్
- ఏపీకి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని కోరిన యువనేత

2



సుజనా చౌదరికి సీఎం చంద్రబాబు పరామర్శ

8

రాష్ట్ర విద్యార్థి హార్దికి మాస్టర్ స్పెల్లర్ అవార్డ్
మంత్రి లోకేష్ అభినందనలు

8

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి
మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

8

మహానాడు ఏర్పాట్లపై

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సమీక్ష

4
- కడప విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన నేతలు

## మన త్రివిధ దళాలకు శిరసాభివందనం

- కడప తిరంగా యాత్రలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- జాతీయ పతాకాల రెపరెపలతో యాత్రకు విశేష స్పందన

4

సీఎం చంద్రబాబు

## రైతుల పక్షపాతి

- కాలువల అత్యవసర పనులకు రూ.344 కోట్లు మంజూరు
- మంత్రి నిమ్మల రామానాయుడు

4

## మన సైన్యానికి సెల్యూట్

- వారి త్యాగాలతోనే మనకు భద్రత
- పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో దీటైన సమాధానం
- తిరంగా యాత్రలో మంత్రి అచ్చెన్నాయుడు

2

24, 25 తేదీల్లో

## జర్మనీలో మినీ మహానాడు

- పోస్టర్ ఆవిష్కరించిన ఎన్నారై తెదేపా నేతలు
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయనున్నట్లు వెల్లడి

4

చైతన్యరథం

# మహిళలకు శుభవార్త

## ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం



- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం
- సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
- హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం
- రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం
- భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం
- కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- సీ.క్యాంపు రైతుబజార్ సందర్శన.. రైతులు, పారిశుధ్య కార్మికులతో మాటామంతీ
- పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల
- రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

పాణ్యం (చైతన్యరథం): స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సీ క్యాంప్ రైతుబజార్‌ను పరిశీలించి అక్కడ రైతులు, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు.

### స్వచ్ఛాంధ్ర సాధనకు కలిసికట్టుగా పనిచేయాలి

నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథను వినిపించిన సీఎం చంద్రబాబు

వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథ మనకు కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా బుద్ధుడు, శిష్యుడు మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి చదివి వినిపించారు. ఓ రోజు బుద్ధుడి దగ్గరకు వచ్చిన ఓ శిష్యుడు...మీరు ప్రపంచంలోని అందరి గురించి ఆలోచిస్తున్నారు. మీ సొంత శిష్యుల సంక్షేమం మీద కూడా కొంచెం దృష్టిపెడితే బాగుంటుంది కదా అన్నాడు. అందుకు ఏం కావాలో కోరుకోమని బుద్ధుడు చెప్పగా... తన బట్టలు పూర్తిగా చిరిగిపోయాయని, కొత్త బట్టలు కావాలని కోరాడు. బుద్ధుడు ఇచ్చిన కొత్త వస్త్రాలను తీసుకుని శిష్యుడు ఇంటికి వెళ్లిపోయాడు. కొద్ది రోజుల తర్వాత... బుద్ధుడికి తన శిష్యుడికి ఇచ్చిన వస్త్రం గుర్తొచ్చి తానిచ్చిన కొత్త బట్టలు గురించి అడిగాడు. పాత వస్త్రం ఏం చేశావని బుద్ధుడు అడగ్గా అది నా పడక బొంతలో పరుపుగా వాడుతున్నానని శిష్యుడు చెప్పాడు. ఆ పాత పరుపును ఏం చేశావని అడగ్గా...ఆ పాత బొంతను కిటికీ తెరగా వాడుతున్నా అన్నాడు. మరి పాత తెరను ఏం చేశావనగా... వంట గదిలో వేడి పాత్రలు దించేందుకు మసిగుడ్డగా ఉపయోగిస్తున్నా అని చెప్పాడు. దీంతో వస్తువులను ఎలా వాడుకోవాలో తెలిసిన శిష్యుణ్ణి మనస్ఫూర్తిగా బుద్ధుడు అభినందించాడు. ఈ ప్రపంచంలో దేన్నీ వృథా చేయకుండా ప్రతి దాన్ని రీ సైకిల్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చని చెప్పేందుకే ఈ కథను చెప్పానని సీఎం చంద్రబాబు వివరించారు.

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసిపోయింది. అక్టోబర్ 2నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని పురపాలక మంత్రి నారాయణకు చెప్పాను. ఇప్పటి వరకూ 55లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారు. రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్. మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి. ఓర్వకల్లు డ్వాక్రా సంఘాలు కోవా బాగా తయారుచేస్తున్నారు. కోటిమందికి పైగా ఉన్న డ్వాక్రా మహిళలు గ్రామాల్లో ప్రజా చైతన్యం తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి కంపోస్ట్ తయారీకి కేంద్రాలు ఏర్పాటు చేశాం. చెత్తను సేకరించి దాన్ని కంపోస్ట్‌గా తయారుచేసి రైతులకు ఎరువుగా ఇవ్వాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నాం. పొడి చెత్తను పరిశ్రమలకు పంపి రీ సైక్లింగ్ చేయిస్తాం. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీల్లో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్‌గా నిలిచాయి. 15,995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్‌గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### మరిన్ని రైతు బజార్లు అందుబాటులోకి తెస్తాం

రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్‌లు ప్రారంభించాను. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్‌ని ఆధునికీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

### రాయలసీమలో కరువు మాట వినబడదు

నేను సీమ బిడ్డను. సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ సాగును పెంచుతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10ఎకరాల వరకూ 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు(తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్‌గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓర్వకల్లు, కొప్పర్తిలో రూ.5 వేల కోట్ల ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తుంది. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమకు గేమ్ ఛేంజర్ అవుతుంది. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తెస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### ఓవైపు సంక్షేమం - మరోవైపు పెట్టుబడులు

ఎన్డీఏ కూటమిది ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.4 వేలు మొదలు రూ.15వేల వరకూ పింఛను అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళ్లు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ.15వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకుఅండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. ఈ సందర్భంగా పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను సీఎం చంద్రబాబు అభినందించారు.

### పాణ్యంలో పలు అభివృద్ధి పనులు

పాణ్యం నియోజకవర్గంలో రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50కోట్లు విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో ఇంటింటికీ సురక్షిత నీరు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.








కర్నూలు జిల్లా, పాణ్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శలను సన్మానించిన సీఎం చంద్రబాబు.




















చైతన్యరథం






కర్నూలు
జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీక్యాంప్ రైతుబజార్‌కు సీఎం వెళ్ళారు. అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు.
























చైతన్యరథం



# ప్రధాని మోదీతో మంత్రి లోకేష్ భేటీ

- యువగళం కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ
- సంతకం చేసి మరపురాని జ్ఞాపకంగా లోకేష్‌కు అందజేసిన మోదీ
- దేవాన్ష్‌ను ఒళ్లో కూర్చోబెట్టుకుని ఆప్యాయంగా మాట్లాడిన ప్రధాని
- రాష్ట్ర పురోగతికి అందిస్తున్న నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపిన లోకేష్
- ఏపీకి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని కోరిన యువనేత





న్యూఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్, భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శనివారం న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ భేటీలో నారా లోకేష్ 'యువగళం' కాఫీ టేబుల్ బుక్‌ని ప్రధాన మంత్రి ఆవిష్కరించి, మొదటి ప్రతిని అందుకున్నారు. ప్రధానితో జరిగిన ఈ సమావేశం లోకేష్ కుటుంబానికి ముఖ్యమైన, మరపురాని భేటీగా కలకాలం నిలిచిపోతుంది.

2024 ఎన్నికలకు ముందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మకమైన 3,132 కిలోమీటర్ల పాదయాత్ర విశేషాలను ఈ కాఫీ టేబుల్ బుక్‌లో పొందుపరిచారు. యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయానికి బాటలు వేసింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి, పుస్తకంపై సంతకం చేసి లోకేష్‌కు మరపురాని జ్ఞాపకంగా అందించారు. లోకేష్ కుటుంబ యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. లోకేష్ కుమారుడు దేవాన్ష్‌ను ప్రధాని దగ్గరకు తీసుకుని ఒళ్లో కూర్చోబెట్టుకుని ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం లోకేష్ కుటుంబాన్ని ప్రధాని ఆశీర్వదించారు.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్ర పురోగతికి ప్రధానమంత్రి అందించిన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, జాతీయ భద్రత, దేశాభి వృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి బల మైన నిర్ణయాత్మక నాయకత్వానికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవ డంలో ఆంధ్రప్రదేశ్ తమ వంతు సహకారం అందిం చేందుకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా ప్రధానిని లోకేష్ కోరారు.

ఇటీవల రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభ కార్యక్రమానికివిచ్చేసిన ప్రధాని మోదీ.. కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ఆహ్వానించిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది.











# సుజనా చౌదరికి సీఎం చంద్రబాబు పరామర్శ

విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిని హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడు శనివారం పరామర్శించారు. ఇటీవల సుజనా చౌదరి లండన్‌లో ఓ ప్రమాదంలో గాయపడ్డారు.

ఈ నేపథ్యంలో సుజనా చౌదరి ఇంటికెళ్ళి ఆయన ఆరోగ్యం గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

### రాష్ట్ర విద్యార్థి హార్డీకి మాస్టర్ స్పెల్లర్ అవార్డ్

# మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): గుజరాత్‌లోని వడోదరలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి మాస్టర్ స్పెల్లర్ పోటీల్లో ఉత్తమ అవార్డును కైవసం చేసుకున్న అత్తోట హార్డీకి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు. గుంటూరు జిల్లా కొల్లూరుకు చెందిన హార్డీ పిన్నవయసులో అసాధారణమైన స్పెల్లింగ్ నైపుణ్యాలు, స్పష్టత, విభిన్నమైన సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రతిభను చాటారని ప్రశంసించారు. చిరంజీవి హార్డీ భవిష్యత్తులో మరిన్ని



ఉన్నత శిఖరాలు అందుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# బల్లెం వీరుడి ప్రదర్శన భేష్

- దేశానికే గర్వకారణం
- నీరజ్ చోప్రాకు సీఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి (చైతన్యరథం): జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రాను సీఎం చంద్రబాబు అభినందించారు. 90 మీటర్లకు పైగా జావెలిన్ విసిరి చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడని ప్రశంసించారు. నీరజ్ చోప్రా దోహా డైమండ్ లీగ్‌లో జావెలిన్ 90.23 మీటర్లు విసిరి సరికొత్త రికార్డు సృష్టించి, ఈ పోటీల్లో రెండో స్థానంలో నిలిచాడు. తొలిసారి కెరీర్‌లో 90 మీటర్ల మార్క్ ను అధిగమించాడు. జర్మనీ ప్లేయర్ జులియన్ వెబర్ 91.06 మీటర్లతో ప్రథమ స్థానంలో నిలిచాడు. కెరీర్ అత్యుత్తమ ప్రదర్శన చేసిన నీరజ్ చోప్రాను ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు అభినందించారు. నీరజ్ ఈ మైలురాయిని అధిగమించడం ద్వారా భారత క్రీడా ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాడన్నారు. అతడి ప్రదర్శన దేశానికే గర్వకారణమన్నారు. అతడి కఠోరశ్రమ, అంకిత భావం, క్రమశిక్షణకు తగిన ఫలితం దక్కిందన్నారు.





# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

## మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్యరథం): కాకినాడ జిల్లా తుని వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజమహేంద్రవరానికి చెందిన ముగ్గురు అపోలో ఫార్మసీ ఉద్యోగులు దుర్మరణం పాలవడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖలో సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తుని వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఈ



ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మృతులను రాజమహేంద్రవరానికి చెందిన గెడ్డం రామరాజు, హాజరత్ వాలీ,తణుకుకు చెందిన వరాడ సుధీర్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ గోనా శివశంకర్, వెంకట సుబ్బారావును చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మన త్రివిధ దళాలకు శిరసాభివందనం



- కడప తిరంగా యాత్రలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- జాతీయ పతాకాల రెపరెపలతో యాత్రకు విశేష స్పందన

కడప (చైతన్యరథం): దేశ భద్రతలో ఎనలేని ధైర్యసాహసాలు, శౌర్యపరాక్రమాలు ప్రదర్శిస్తున్న మన త్రివిధ దళాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని, భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే రాజకీయేతర ఉద్యమంగా దేశవ్యాప్తంగా చేపట్టిన తిరంగా యాత్ర ప్రజల్లో దేశభక్తి రగిలిస్తోంది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ కూడా ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు నిర్వహిస్తోంది. కడప నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ఏర్పాటు చేసిన తిరంగా యాత్రలో శనివారం పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో పార్టీ జెండా చేతపట్టుకుని, కార్యకర్తల మధ్య నడుచుకుంటూ ఆయన ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని నింపారు.

వందలాది మంది పార్టీ కార్యకర్తలు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు (పీపీపీలు), నియోజకవర్గ నాయకులు, అభిమానులు ఈ యాత్రలో పాల్గొన్నారు. 'జై భారత్', 'జై తెలుగుదేశం', 'వందే మాతరం' నినాదాలతో నగరం మార్మోగింది. వరుసగా రెండో రోజు పల్లా శ్రీనివాసరావు తిరంగా యాత్రల్లో పాల్గొన్నారు. శుక్రవారం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నిర్వహించిన యాత్రలో పాల్గొన్న వెంటనే ఆయన కడప చేరుకొని ఈ యాత్రలోనూ చురుగ్గా పాల్గొన్నారు. ఆయన రాక కార్యకర్తల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం అర్పిస్తున్న మన సైనికుల పట్ల కృతజ్ఞత తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ తిరంగా యాత్రలు చేపడుతున్నామన్నారు. ఇది ఒక రాజకీయేతర ప్రజా ఉద్యమం. ప్రజల్లో దేశభక్తిని చిగురింపజేసే మహాకార్యమన్నారు.

# మహానాడు ఏర్పాట్లపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సమీక్ష

- విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన నేతలు

కడప (చైతన్యరథం): మహానాడు ఏర్పాట్లు పరిశీలించేందుకు కడప చేరుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు విమానాశ్రయంలో పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు (పీపీపీలు), సీనియర్ నాయకులు శనివారం ఘన స్వాగతం పలికారు. నాయకులతో కలిసి మహానాడు వేదికను పల్లా సందర్శించి ఏర్పాట్లపై తగు సూచనలిచ్చారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై చర్చించారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత కమిటీలతో చర్చించి, ఏర్పాట్ల పురోగతిపై తగిన సూచనలు ఇచ్చారు. వేదిక నిర్మాణం, రవాణా సదుపాయాలు, వసతి ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహానాడు కమిటీల పనితీరు, స్వచ్ఛత, భద్రత, స్వాగత కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు, పీపీపీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.







కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు.













# మన సైన్యానికి సెల్యూట్

- వారి త్యాగాలతోనే మనకు భద్రత
- పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో దీటైన సమాధానం
- తిరంగా యాత్రలో మంత్రి అచ్చెన్నాయుడు
- జైజవాన్.... జైభారత్ మాతా నినాదాలతో సాగిన ప్రదర్శన



కోటబొమ్మాళి (చైతన్యరథం): సరిహద్దుల్లో మన సైనికుల త్యాగాల వల్లే మనందరం భద్రతతో జీవిస్తున్నామని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మనల్ని, దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలు అర్పిస్తున్న జవాన్లందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. వాళ్ల పోరాటం వల్లే.. మనం క్షేమంగా ఉంటున్నాం.. మన దేశ గౌరవం, బలం, బలగం మన సాయుధ దళాలే అని కొనియాడారు.

ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో కూటమి నేతలతో కలిసి శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని మండల కేంద్రం కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి దేవాలయం నుంచి శనివారం తిరంగా ర్యాలీ ఘనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీలో వందలాది మంది ప్రజలు, మతాలకతీతంగా, స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ద్వారా శత్రు దేశాలకు భారత్ దీటైన సమాధానం ఇవ్వగలదన్న సందేశాన్ని ప్రపంచానికి తెలియజేశామన్నారు. రాష్ట్రంలో మూడు రోజుల పాటు అన్ని ప్రాంతాల్లోనూ తిరంగా యాత్రా చేపడుతున్నట్లు తెలిపారు.మన భద్రతా దళాల శౌర్యపరాక్రమాలు దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎనలేని ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీకి, త్రివిధ దళాల అధిపతులకు ధన్యవాదాలు తెలిపారు.మహిళల నుదుటి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో బలమైన జవాబిచ్చామన్నారు. శత్రు స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన మన బలగాలను చూసి దేశమంతా గర్విస్తోందని పేర్కొన్నారు. సరిహద్దుల్లో కంటికి రెప్పలా కాపలా కాస్తూ, ప్రాణాలు పణంగా పెట్టి మనల్ని, మన దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. సైనికుల ధైర్య సాహసాలకు ప్రతి భారతీయుడు మద్దతు తెలపాలన్నారు. దేశ భద్రత, సమగ్రతకోసం మనమంతా ఏకతాటిపై నవడవాలన్నారు. దేశంకోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. ఈ ర్యాలీలో సైనికుల వీరగాథలను ప్రతిబింబించే పాటలు, నృత్యగీతాలను ప్రదర్శించారు. భారీ త్రివర్ణ పతకాలతో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రవిబాబ్జి, ఉమామహేశ్వరరావు, కిరణ్ కుమార్, నాలుగు మండలాల నాయకులు, పాల్గొన్నారు.




## నీరజ్ చోప్రాకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు

శ్రీకాకుళం (చైతన్యరథం): దోహా డైమండ్ లీగ్-2025లో జావెలిన్ త్రో లో 90 మీటర్ల మార్కును అధిగమించడం ద్వారా నీరజ్ చోప్రా మరోసారి చరిత్రలో తన పేరును లిఖించుకున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. నీరజ్ చోప్రా ప్రదర్శన దేశానికే గర్వకారణమని కొనియాడారు. అకుంఠిత దీక్ష, కఠోర శ్రమ వల్లే ఈ ప్రదర్శన సాధ్యమయిందన్నారు.

# గడువులోగా గృహనిర్మాణాలను పూర్తి చేయాలి

## - అధికారులకు మంత్రి పార్థసారథి ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిర్దేశించిన 3 లక్షల గృహాల నిర్మాణాల లక్ష్యాన్ని అందుకోవాలని అధికారులను రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకేసారి 3లక్షల గృహనిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న గృహనిర్మాణాల తీరుపై శనివారం విజయవాడలోని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివప్రసాద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల గృహనిర్మాణ సంస్థ అధికారులు, ఫీల్డ్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అధికారులందరూ నిత్యం లే ఔట్లలో ఉండి లబ్ధిదారులతో నిర్మాణాలను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కింది స్థాయి సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించాలని, ఇళ్ళ నిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇసుక లబ్ధిదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేఔట్లలో రహదారులు, విద్యుత్, మంచినీరు వంటి మౌలిక వసతులు కల్పించటానికి చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల గృహనిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల పురోగతిని తెలుసుకున్నారు. సత్వరం నిర్మాణాలు పూర్తి చేయటానికి అవసరమైన చర్యలను మంత్రి సూచించారు. రాష్ట్రంలో గృహనిర్మాణాలు జరుగుతున్న తీరును మంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివప్రసాద్ వివరించారు. ప్రతి రోజు జిల్లా అధికారులుతో సమీక్షలు నిర్వహిస్తూ నిర్మాణాల్లో వేగం పెంచుతున్నామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, సూపరింటెండెంట్ ఇంజినీర్ జయరామాచారి, చీఫ్ జనరల్ మేనేజర్ అన్నపూర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## మంత్రి డోలా పిలుపు - ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



జరుగుమల్లి (చైతన్యరథం): పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్, చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ...... మన చుట్టూ పరిసరాలు మనమే శుభ్రపరుచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామంలో సైడ్ కాలవలు, డ్రైన్లను శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. చెట్లు, అడవులను పరిరక్షించాలి. ప్రస్తుతం వేసవి దృష్ట్యా ప్రజలు చల్లని నీరు, మజ్జిగ ఎక్కువగా తాగాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పొలాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం పశువులకూ నీరందిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని మంత్రి డోలా పిలుపునిచ్చారు.

# అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యం

- పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత
- తెనాలిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల

తెనాలి (చైతన్యరథం): భారతదేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా శనివారం తెనాలిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అన్నారు.

తొలుత ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్‌లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాములు వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. దారిలో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. పట్టణంలోని బండ్లమూడి వారి వీధిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్, చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు



మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్యం పై అవగాహన పెంచుకోవాలన్నారు. మన గ్రామం, మన పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్‌లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు. రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రయాణం నిరంతరం సాగాలి, ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు అని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు.

# సీఎం చంద్రబాబుతోనే రైతులకు మేలు

**కాలువల అత్యవసర పనులకు రూ.344 కోట్లు మంజూరు - మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి - రూ 334 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో పంట కాలువలు, డ్రైన్ల నిర్వహణ, మరమ్మతు పనులకు సీఎం చంద్రబాబు రూ.344 కోట్ల చంద్రబాబు మంజూరు చేశారని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలోను, నేడు కూటమి ప్రభుత్వంలోనూ రైతుల పక్షపాతిగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నాం న్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ పరిధిలోని 18,23 వార్డుల్లో, రూరల్ మండలం పెద్ద గరువు, పూలపల్లి, ఆగరుల్లో రూ. 334 లక్షలతో జరగనున్న పలు అభివృద్ధి పనులకు కూటమి నాయ కులతో కలిసి మంత్రి రామానాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంట కాలువలు, మురుగు డ్రైన్ల అత్యవసర పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేసేలా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. రూ.10 లక్షలు లోపు పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరిపించాలని, రూ. 10 లక్షలు దాటితే ఏడు రోజుల్లోపు షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గత జూన్ నెలలో రూజ 90 కోట్లతోనూ, సెప్టెంబర్‌లో



అత్యవసరంగా రూ.326 కోట్లతో పనులు జరిగాయన్నారు . రైతులకు మేలు చేసే కాలువల మట్టి తవ్వకం, తూడు, గుర్రపు డెక్క తొలగింపు వంటి పనులు చేపట్టామన్నారు. కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు, కాంక్రీట్ గోడ నిర్మాణాలు వంటివి పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో, అత్యవసర మెయింటినెన్స్ పనులకు అర్ధ రూపాయి ఖర్చు గాని, అరబస్తా సిమెంట్ గాని, తట్ట మట్టి పని గానీ నోచుకోలేదన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు రైతులు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కోడి విజయభాస్కర్, పాములు రజని కుమార్, దొడ్డ శ్రీనివాస్, అంబటి శేషగిరి, కానూరు జానకి రామారావు, భూపతిచిన్న పెద్ది రాజు, భూపతి సువరణ రాజు వెగేసిన శ్రీహరిరాజు, గుబ్బల హరిప్రసాద్, పాలపర్తి చాంద్ రాజు, గాది రాజు అర్జున్ రాజు, అల్లూరి సత్యనారాయణ రాజు, సాగి మురళీకృష్ణ, పంచగళ్ల సైమన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పిచ్చేట్టి బాబు, పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి, పొట్నూరు శ్రీనివాస్, ఉన్నమట్ల కపర్తి, పసుపులేటి రాజేష్ కన్నా, మల్లుల వెంకట్, పసుపులేటి జేమ్స్, చీరా శివన్నారాయణ, మాతా రతన్రాజు, కోడి విజయభాస్కర్, ఎర్ర బాబి, ఇంటి ధర్మ, ఉందుర్తి నాగచంద్, తమిరి వెంకటేశ్వరరావు, అన్న బత్తుల దుర్గారావు, మహమ్మద్ రఫీ, బాలి వెంకటేశ్వరరావు, దొడ్డ జనార్ధన్, మురాల విజయలక్ష్మి, సాధికార మిత్ర సభ్యులు పాల్గొన్నారు.

# 24, 25 తేదీల్లో జర్మనీలో మినీ మహానాడు

**పోస్టర్ ఆవిష్కరించిన ఎన్నారై తెదేపా నేతలు - ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయనున్నట్లు వెల్లడి**




ఫ్రాంక్ ఫర్ట్, జర్మనీ (చైతన్యరథం): మహానటుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకొని జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్‌లో ఈ నెల 24, 25 తేదీల్లో మినీ మహానాడు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించిన జర్మనీ ఎన్నారై తెదేపా నేతలు... ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహానాడు సమన్వయకర్తలు శ్రీకాంత్ కుడితిపూడి శివ మాట్లాడుతూ.... ఈ కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యురాలు గౌతు శిరీష, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

టీడీపీ జర్మనీ అధ్యక్షులు పవన్ కుర్రా మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయం అందించి తెలుగువారి ఖ్యాతిని దశదిశలా చాటారన్నారు. అందుకే ఈసారి మినీ మహానాడు, ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

టీడీపీ జర్మనీ ప్రధాన కార్యదర్శి సుమంత్ కొర్రపాటి మాట్లాడుతూ.. యూరప్ లోని అన్ని దేశాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభంకానుంది. అనంతరం ఎన్టీఆర్ కు ఘన నివాళితో పాటు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు సంతాపం, చనిపోయిన తెదేపా కార్యకర్తలకు నివాళి, చరిత్రాత్మక విజయంలో భాగస్వాములైన వారికి కృతజ్ఞతలు, ఎన్ఆర్ఐలకు ప్రత్యేక సెల్, అన్న ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి, పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణకి అభినందనలపై తీర్మానాలు చేయనున్నారు. తెలుగు రుచుల్ని అతిథులకు ప్రత్యేకంగా వడ్డించనున్నారు.

ఈ కార్యక్రమంలో నరేంద్ర నాదెండ్ల, రాజశేఖర్ పార్నపల్లి, అశోక్ గాండ్ల, దినేష్ కోవి, వంశీ ఉండవల్లి, వంశీ మన్నం, నరేంద్ర మనుపాటి, అనుదీప్ మేదరమెట్ల తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




రాయచోటి (చైతన్యరథం): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై సీఎం చంద్రబాబుకి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య ప్రజల కోసం ముఖ్యమంత్రిగా చంద్రబాబు చొరవ అభినందనీయమన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు భారీ ఊరట లభిస్తుందన్నారు. చంద్రబాబు సంకల్పమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమన్నారు. మహిళలకు, వృద్ధులకు ప్రయాణంలో భద్రత, స్వేచ్ఛను కలిగించిన సీఎంకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గ్రామాల నుంచి పట్టణాలకు వివిధ అవసరాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది వరం అన్నారు. ఇది కేవలం ఓ నిర్ణయం కాదు – ప్రజల పట్ల సీఎం చంద్రబాబు మనసును చూపిస్తోందన్నారు. ఉచిత బస్సు పథకంతో కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ సామాజిక న్యాయం, సంక్షేమ పాలనకు సంకేతం అన్నారు. మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు వేసిన బలమైన అడుగుగా మంత్రి మండిపల్లి పేర్కొన్నారు.

# నేడు నిడదవోలులో తిరంగా ర్యాలీ

**- మన సైన్యానికి మద్దతుగా నిలుద్దాం: మంత్రి దుర్గేష్**



నిడదవోలు (చైతన్యరథం): ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకల వెన్ను విరిచిన మన సైనికులకు మద్దతుగా ఆదివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో తిరంగా ర్యాలీ నిర్వహించనున్నామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. శనివారం నిడదవోలు మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం సందర్భంగా దేశం కోసం సైన్యం –సైన్యం కోసం మనం అంటూ ఆదివారం సాయంత్రం 4 గం.లకు నిడదవోలు పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి గణేష్ చౌక్ మీదుగా గణపతి సెంటర్ వరకు తిరంగా ర్యాలీని నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్న సైనికులకు స్థైర్యాన్ని, ధైర్యాన్ని అందిద్దామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారతదేశ ప్రతిష్టను నెలబెట్టారన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలు, భిన్న మతాలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులమేనని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని, అందుకే మువ్వన్నెల జెండాను పట్టుకొని తామంతా భారతీయులమనే నినాదాన్ని ప్రతిధ్వనించేలా నినదించాలని పిలుపునిచ్చారు.

తిరంగా యాత్రలో తనతో పాటు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేశ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి ఈ నెల 20 వరకు రిమాండ్

విజయవాడ (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన సీఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి (ఏ31), మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహ న్‌రెడ్డి (ఏ32)లకు విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 20 వరకు రిమాండ్ విధించింది. లిక్కర్ కేసు నిందితులందరితో కలిపి న్యాయాధికారి వీరికి రిమాండ్ విధించారు. నిందితులిద్దరినీ విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటివరకు ఏడుగురిని సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పటికే రాజ్ కసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేసిన సీఐడీ.. శు క్రవారం రాత్రి ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని అరెస్టు చేసింది. ఈ కేసులో వీరిద్దరూ కీలకంగా వ్యవహరించినట్లు సిట్ అధికారులు గుర్తించారు.

జోన్ - 1
(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

## ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం : అచ్చెన్నాయుడు

• ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ



టెక్కలి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం ఆకాంక్షించే ప్రతి ఒక్కరి కలలను కూటమి ప్రభుత్వం నిజం చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాలిలో ఎన్టీఆర్ భవన్‌లో శనివారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరిస్తూ.. ప్రజా సమస్యలు ఆలకిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారమార్గాలను చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు నుంచి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్లలో మాట్లాడి ఆదేశించారు.

## బీసీ ద్రోహి మార్గాని భరత్ : కుడుపూడి సత్తిబాబు

●ఎంపీగా 5 ఏళ్ళు సొంత సామాజికవర్గానికి ఏంచేయలేదు




రాజమహేంద్రవరం (చైతన్యరథం): బీసీ ప్రముఖ నాయకుల విగ్రహాలు అడ్డుకుంటున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ బీసీ ద్రోహి అని ఏపీ శెట్టిబలిజ సంక్షేమ... అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ధ్వజమెత్తారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భరత్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భరత్ ఎంపీగా ఉన్న సమయంలో కూడా లాలాచెరువు సెంటర్‌లో శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం, గోదావరి గట్టున ప్రముఖ హాస్యనటుడు రేలంగి వెంకట్రామయ్య విగ్రహం ఏర్పాటు చేయనివ్వకుండా అడ్డుకున్నాడని మండిపడ్డారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా భరత్ స్పందించలేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకారంతో దొమ్మేటి వెంకటరెడ్డి, రేలంగి వెంకట్రామయ్య విగ్రహాలు ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. భరత్ అధికారంలో ఉన్న ఐదేళ్ళు సొంత సామాజిక వర్గంలో ఒక్కరికి కూడా ఎలాంటి అవకాశాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు ప్రముఖ బీసీ నేత,బీసీల ఆరాధ్య దైవం దివంగత మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడి విగ్రహం వివిఎల్ పురం సెంటరులోని ఒక ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేస్తుంటే నగరపాలకసంస్థకు పిటీషన్ పెట్టించి ఆటంకాలు కల్పిస్తున్నాడని కుడుపూడి సత్తిబాబు చెప్పారు. ఇటీవల దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభకు హాజరైన మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆచంట ఎమ్మెల్యే, మాజీమంత్రి పితాని సత్యనారాయణ సలహా మేరకు కింజరాపు ఎర్రన్నాయుడి విగ్రహం, బొబ్బిలి పులిగా పేరుగాంచిన తాండ్ర పాపారాయుడు విగ్రహం రాజమండ్రిలో నెలకొల్పేందుకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సన్నాహాలు చేస్తుంటే పనీపాటు లేకుండా ఖాళీగా ఉన్న భరత్ ఆ విగ్రహాలను ఏర్పాటు చేయనివ్వకుండా మోకాలడ్డుతున్నాడని ఆయన విమర్శించారు. పైగా కడిగిన ముత్యం లాంటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మీద అభాండాలు వేస్తూ భరత్ నీచ రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం విగ్రహాలు తొలగించాలంటే రాజమండ్రి నగరంలోని 90 శాతం విగ్రహాలు తొలగించాల్సి ఉంటుందని కుడుపూడి సత్తిబాబుపేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సహకారంతో త్వరలో రాజమండ్రిలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు కుడుపూడి సత్తిబాబు వెల్లడించారు.

## నేడు విశాఖలో మెగా జాబ్ మేళా

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో.. ప్రతి నెల జాబ్ మేళా నిర్వహిస్తోంది. దీనిలో భాగంగానే విశాఖపట్నం, కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయాలు (క్లరికల్ మరియు టెక్నికల్) వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు 250 పోస్టులకు జాబ్ మేళా నిర్వహించబడును అని జిల్లా ఎంప్లాయిమెంట్ విశాఖపట్నం జిల్లా అధికారి (క్లెరికల్), సి.హెచ్ సుబ్బి రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రముఖ కంపెనీలు, సుమారు 250 పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని, టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్, ఐటీఐ, డిప్లొమా, బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన వారంతా ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు అర్హతల ఆధారంగా రూ.10 వేల నుంచి రూ.3 లక్షల వేతనం వరకు ఉంటుందని, విశాఖ, విజయనగరం, అనకాపల్లి, తుని ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి : ఎంపీ కలిశెట్టి

ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఈ నెల 20న నిర్వహించే మినీ మహానాడును విజయవంతం చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. చిలకపాలెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మినీ మహానాడు ఏర్పాట్లు, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై నిర్వహించిన పా ర్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మినీ మహానాడు కార్యక్రమం నియోజకవర్గంలో ఆర్భాటంగా జరిగాలని, రాష్ట్రం మొత్తం మనవైపు చూసేలా నిర్వహించాలన్నారు. ఏడాది కడలో నిర్వహించే మహానాడుకు పెద్దఎత్తున కార్యకర్తలు తరలిరావాలన్నారు. కడపలో మొదటిసారిగా మహానాడు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణ మూర్తి, డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, కూటమి నాయకులు బెండు మల్లేశ్వరరావు, ముప్పిడి సురేష్, లంక శ్యామ్, పైడి ముఖలింగం, గూరు జగపతిబాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎంపీ ప్రజా దర్బార్‌ను నిర్వహించి వినతులను స్వీకరించి, అక్కడకక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి చొరవ చూపారు.

## పి.గన్నవరంలో 600 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

పి.గన్నవరం (చైతన్యరథం): ఆపరేషన్ సింధూర్ విజయం భారత్‌కు గర్వకారణమని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై పి.గన్నవరంలో నిర్వహించిన తిరంగా యాత్రలో ఆయన మాట్లాడారు. పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్ నుంచి 600అడుగుల జాతీయ జెండాతో స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులతో పాటు మాజీ ఆర్మీ జవాన్లు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని సైన్యానికి, భారత్ మాతకు జేజేలు పలికారు. టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, తహశీల్దార్ పి.శ్రీప ల్లవి, ఎంపీడీవో కేవీ ప్రసాద్, టీడీపీ నియోజక వర్గ పరిశీలకులు షేక్ సుభాన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డొక్కా నాథ్‌బాబు, ఎంపీపీ గనిశెట్టి నాగ లక్ష్మి, మోకా ఆనంద సాగర్, శిరిగినీడి వెంకటేశ్వ రరావు, చీకరమిల్లి వెంకటేశ్వరరావు, పాలూరి సత్యనందం, వాసంశెట్టి కుమార్, బొంతు పెద బాబు, సంసాని పెద్దిరాజు, మొల్లేటి శ్రీనివాస రావు,సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, జాలెం శ్రీనివాస రాజా, గణపతి వీరరాఘవులు, బొండా ద నాగమణి, అంబటి భూలక్ష్మి, తాటి కాయల శ్రీనివాసరావు, శేరు శ్రీనుబాబు, పాల్గొన్నారు.

## కాకినాడలో విజయవంతంగా తిరంగా ర్యాలీ




కాకినాడ (చైతన్యరథం): ఉగ్రవాదులకు, పాకి స్తాన్‌కు ఆపరేషన్ సిందూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ కళాలకు సంఘీభావంగా శనివారం సాయంత్రం కాకినాడ నగరంలో నిర్వహించిన తిరంగ ర్యాలీ విజయవంతమైంది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ మెయిన్‌రోడ్ టూటౌన్ సెంటర్ నుంచి బాలాజీచెరువు సెంటర్ వరకు కొనసాగింది. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షు డు జ్యోతుల నవీన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వ రరావు అతిథులుగా పాల్గొన్నారు. వంద అడుగుల జాతీయ జెండాను ప్రదర్శనగా తీసుకెళ్లారు. ఓపెన్ టాప్ జీపుపై సైని కులు, భరతమాత వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచా రు. మాజీ సైనికులను సత్కరించారు. పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొని జాతీయ జెండాలను పట్టుకుని దేశ భక్తి చాటారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూ డి వీరు, బీజేపీ మాజీ అధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, కూటమి నాయకులు పెంకే శ్రీనివాసబాబా, పంతం సందీప్, కొల్లాబత్తుల అప్పారావు, నల్లూరి శ్రీనివాస్, ఏవీడీ మెం టారావు, జొన్నాడ వెంకటరమణ, తుమ్మల కొండలరావు, కొక్కి లగడ్డ గంగాధర్, తుమ్మల సునీత, సాలగ్రామ లక్ష్మీప్రసన్న, గోడి సత్యవతివెంకట్, పాలిక నాని, పొంగా బుజ్జి, అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## త్రివర్ణ కాంతులతో వెలిగిపోతున్న విశాఖ రైల్వేస్టేషన్

విశాఖపట్నం (చైతన్యరథం): పెహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు మద్దతు తెలుపుతూ, దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ భవనాలు త్రివర్ణ కాంతులతో వెలిగిపోతున్నాయి. ఇందులో భాగంగా వాల్తేర్ డివిజన్ పరిధిలోని ముఖ్యమైన స్టేషన్లలో, విశాఖపట్నంలోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంపై కూడా జాతీయ జెండా రంగుల్లో విద్యుద్దీపాలతో అలంకరించారు. విశాఖ నుండి వెళ్లే ప్రయాణికులు ఆసక్తికరంగా తిలకిస్తున్నారు. రైల్వే స్టేషన్ కి వచ్చిన ప్రతి ప్రయాణికులు ఈ విద్యుత్ కాంతిని చూసి జైహింద్ అంటూ కూడా చెబుతున్నారు. భారత ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కలిసి ఆపరేషన్ సింధూర్ పేరుతో జరిపిన దాడులపై దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. దేశ ప్రజలు సోషల్ మీడియాలో ఈ దాడులను షేర్ చేస్తూ.. జై హింద్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా మద్దతు తెలుపుతూ ర్యాలీలు, పూజలు చేస్తున్నారు. విశాఖ రైల్వే స్టేషన్లో త్రివర్ణ పతాక రంగులు వేయడంతో విశాఖ అంతా సోషల్ మీడియాలో మారుమోగుతుంది.




## సరస్వతి నది పుష్కరాల్లో తెలుగు భక్తుల ఇక్కట్లు



దేశ వ్యాప్తంగా సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి. దీంతో సరస్వతి నదిలో పుణ్య స్థానాలు ఆచరించేందుకు లక్షలాదిగా భక్తజనులు ఆ నదీ తీరాలకు చేరుకుంటున్నారు. అయితే భక్తుల రాకకు తగ్గట్లుగా అధికారులు ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటు చేయకపోవడంతో తెలుగువారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు కనీసం టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదిలో స్నానం చేయాలంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లో ఉండాలా వామ్మో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ అలాంటి పరిస్థితి ఎక్కడ దాపరించింది. అంతమంది తెలుగువారు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారు. సరస్వతీ మాత నది పుట్టిన ప్రాంతం బద్రీనాథ్ సమీపంలో ఉందని చెప్పుకోవచ్చు. దీంతో స్వయంగా అక్కడికి వెళ్లే స్నానం చేస్తే చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులు పొందవచ్చని ఉద్దేశంతో తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అక్కడికి చేరుకుంటున్నారు. అయితే ఉత్తరాఖండ్ రాష్ట్రం మాత్రం అక్కడికి వచ్చిన భక్తుల్ని పట్టించుకోవడం లేదు వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయలేదు అంటూ తెలుగు వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏదో ఒక సమస్య అనేది ఏర్పడుతుంది.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# నిడదవోలుకు సరికొత్త కళ... అందమైన నిడదవోలుకు మంత్రి కందుల దుర్గేష్ చొరవ

- 11 నెలల్లో నిడదవోలులో రూ.105 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు
- మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.15.75 కోట్లతో 240 అభివృద్ధి పనులు
- జూన్1వ తేది నుంచి గుడ్‌మార్నింగ్ నిడదవోలు కార్యక్రమంతో అపరిష్కృత సమస్యలకు చెక్



నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్రంలో నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేసి అందమైన నిడదవోలుకు బాటలు వేస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం నిడదవోలు మున్సిపాలిటీ అధికారులతో సమావేశం నిర్వహించి పట్టణ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. త్వరలోనే నిడదవోలు పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పనులు చేపడతామని మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 11 నెలల కాలంలో నిడదవోలు పట్టణంలో రూ.105.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరాలు వెల్లడించారు. మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి రూ.15.75 కోట్ల అంచనా వ్యయంతో 240 అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా ఖర్చు చేస్తున్నామన్నారు. రూ.8.12 కోట్లతో ఇప్పటికే 187 పనులు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. మిగిలిన నిధులతో మిగిలిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.ఇది పేరుకే ఐ లవ్ నిడదవోలు కాదు అందమైన నిడదవోలుకు బాటలు వేస్తామన్నారు. అభివృద్ధిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలు సమాన నిష్పత్తిలో ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ ధ్యేయమన్నారు.

### త్వరలోనే గుడ్ మార్నింగ్ నిడదవోలు కార్యక్రమానికి శ్రీకారం

త్వరలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా జూన్ 1వ తేదీ నుండి ప్రతి వారంలో ఒకరోజు పట్టణంలో గుడ్ మార్నింగ్ నిడదవోలు కార్యక్రమాన్ని చేపట్టి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తనతో పాటు మున్సిపల్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, కూటమి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

### అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ.. ఇప్పటికే రూ.105.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

నిడదవోలు పట్టణ అభివృద్ధికి 11 నెలల కాలంలో రూ. 105.80 కోట్ల నిధులు వెచ్చించామన్నారు. తద్వారా నిడదవోలుకు గోదావరి జలాలు, ఆర్వోబీ పనులు, ఆస్పత్రి ఆధునికీకరణ తదితర పనులకు ఖర్చు చేస్తున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నుండి రూ.4.50 కోట్లను తీసుకువచ్చామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఆ నిధులతో వ్యర్థాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, డ్రెయిన్స్ శుభ్రతకు వినియోగిస్తున్నామన్నారు. రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ద్వారా ప్రత్యేకించి రుడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో మాట్లాడి పట్టణానికి రూ. కోటి రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు.ఆ నిధులతో రామదాసు స్ట్రీట్ నుండి యూ షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్ యార్డు వరకు రోడ్డు వేసేందుకు వినియోగిస్తామన్నారు.

### బ్యూటిఫికేషన్‌కు చర్యలు

నిడదవోలు పట్టణాన్ని మరింత అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో గ్రీన్ కార్పొరేషన్ సహకారంతో నిడదవోలు పట్టణ సుందరీకరణ కార్యక్రమం చేపట్టనున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

### వ్యర్థ రహిత పట్టణంగా నిడదవోలు

డంపింగ్ యార్డు కొరత, ఘన వ్యర్థాల నిర్వహణ సమస్య వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని భావించి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా నిడదవోలు పట్టణాన్ని పరిశుభ్రంగా, వ్యర్థ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రజలకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తామన్నారు.

### నిడదవోలు పట్టణంలో సుందరమైన మార్కెడ్ యార్డు ఏర్పాటుకు చర్యలు

టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా గత ప్రభుత్వం తాత్సారం గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించకుండా తాత్సారం చేసిందని మండిపడ్డారు.ఈ క్రమంలో టిడ్కో లబ్ధిదారుల ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిడదవోలు పట్టణంలో రెండో దశలోని టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు.

### పూర్తిస్థాయిలో మాల్గుడి చెరువు అభివృద్ధి

రూ.4.53 కోట్లతో మాల్గుడి చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గ్రీనింగ్ కార్పొరేషన్ సహకారంతో చెరువులో పూడిక తీయించి సుందరీకరణ చర్యలు చేపడతామన్నారు.

### మార్కెట్ షెడ్ల ఆధునికీకరణ

మెప్మా వెండర్స్‌కు సంబంధించిన మార్కెటింగ్ కోసం రూ.40 లక్షలు మంజూరు అయ్యాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. రూ.1.50 కోట్ల నిధులకు మళ్లీ ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ప్రస్తుతం సౌకర్యాల కొరతతో సమస్యగా మారిన మార్కెట్ షెడ్లను దాదాపు రూ.2 కోట్లతో ఆధునీకరిస్తామన్నారు.

### రూ.3 కోట్లతో పర్యాటక కేంద్రంగా నిడదవోలు

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమండ్రి పరిసర ప్రాంతాలతో పాటు ప్రత్యేకంగా రూ.3 కోట్లతో నిడదవోలును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో మాట్లాడి రాజమహేంద్రవరానికి ప్రాజెక్టును తీసుకువచ్చానన్నారు. ఇప్పటికే టెండర్లు పిలిచామన్నారు. ఒక టెండర్ ఓకే అయిందని తెలిపారు. పుష్కరాలలోపే కాలువలో బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ టి. కృష్ణవేణి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి జిల్లాలో ఆపరేషన్ సింధూర్ ర్యాలీలు చేపట్టిన కూటమి నేతలు

గోదావరి జిల్లాలో ఆపరేషన్ సింధూర్ మద్దతుగా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కేంద్రాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో సైతం పెద్దఎత్తున జాతీయ జెండాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా భారత్ విజయ ఢంకా మోగించాలంటూ అంటూ వీర మహిళలు ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. కాకినాడ నగరం , రూరల్ రాజమండ్రి కోనసీమ దాదాపు అన్ని ప్రాంతాలలో ఆపరేషన్ సింధూర్ మద్దతుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కాకినాడలో ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల సమక్షంలో పెద్ద ఎత్తున త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. మరో పక్క రూరల్ ప్రాంతంలో ప్రభుత్వ విప్ అనమల దివ్య ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిరంగా పేరుతో దేశభక్తి ఉప్పొంగే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి ప్రతి హామీని అమలు చేస్తున్నాం : వరపుల సత్యప్రభ

ప్రత్తిపాడు (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినటువంటి నేటి వరకు మేనిఫెస్టోలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేస్తూనే, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పెద్దఎత్తున చేపట్టడం శుభపరిణామమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాలలో ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే ఆగస్టు 15 నుండి అమలు చేయడం శుభసూచకమన్నారు. నియోజకవర్గంలో అర్హులైన మహిళలందరూ ఇకపై ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికి రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ పెంచడం జరిగిందని, రాబోయే రోజుల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# దేశానికి ఇబ్బంది వస్తే 140 కోట్ల భారతీయులం ఏకమవుతాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

●వర్షంలో సైతం ఉత్సాహంగా సాగిన తిరంగా యాత్ర



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సైనికుల వెంట తెలుగు ప్రజలంతా ఉన్నారు... దేశానికి కష్టం వస్తే ప్రజలంతా ఐక్యంగా ఉంటామని, పహల్గాం దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా జవాబిచ్చామని, దేశ సార్వభౌమత్వానికి ఇబ్బంది వస్తే 140 కోట్లమంది ఏకం అవుతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పుష్కరాల రేవు దగ్గర నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకూ నిర్వహించిన తిరంగ యాత్రలో ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులతో కలిసి పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారితో కలిసి మీడియాతో మాట్లాడారు. సైనికులకు సంఘీభావంగా ఈ యాత్ర చేపట్టడం జరిగిందని, వేలమంది స్వచ్ఛందంగా తరలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉగ్రవాదుల ఆటలు భారత్‌లో సాగబోవన్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయని, భారత్ అభివృద్ధి తట్టుకోలేక శత్రుదేశం అనేక దాడులు చేసిందని, భారత్ అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోందన్నారు. భారత్ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని, ఈ యాత్ర ద్వారా దేశం కోసం ఒక్కటవుతాం అని ప్రజలంతా స్పష్టం చేశారన్నారు. దేశభక్తి అంటే ఏమిటో వీర జవాన్ మురళీ నాయక్ చేసి చూపించారన్నారు. పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా “ఆపరేషన్ సింధూర్” ద్వారా ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియచేసి... ఇది మన సైనికుల వీరత్వానికి, మన దేశ సార్వభౌమాధికారానికి నిదర్శనమని చాటి చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ గర్వకాణమైన విజయం దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ఘాటించిందన్నారు. ఈ అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున మనమంతా సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినందనలు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. మన సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్ధన తెలియజేస్తూ.. తిరంగా యాత్ర నిర్వహించి భారత్ సైన్యంతో మేము ఉన్నామనే సంకేతం ఇచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తిరంగ యాత్రలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాది పుర ప్రజలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మాజీ సైనికులు తదితరులు పాల్గొని జాతీయ పతాకాలు చేతపట్టుకుని ముందుకు సాగారు.

# సైనికుల కోసం వర్షంలో సైతం తిరంగా యాత్ర

●జంగారెడ్డిగూడెం పట్టణంలో జాతీయ జెండాతో రక్షణ దళాలకు సెల్యూట్ చేసిన వందలాదిమంది ప్రజలు... పాల్గొన్న ఎమ్మెల్యే సొంగా




జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): సరిహద్దుల్లో దేశానికి రక్షణగా ఉంటూ కాపలా కాస్తున్న సైన్యానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో చింతలపూడి నియోజకవర్గమైన జంగారెడ్డిగూడెం పట్టణంలో కూటమి నేతల ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో తిరంగా యాత్ర చేపట్టారు పట్టణంలోని. అశ్వరావుపేట ఏలూరు బుట్టాయిగూడెం మూడు రోడ్లు వైపు నుండి మసీదు సెంటర్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తో పాటు అన్ని శాఖల అధికారులు కూటమి నేతలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం సందర్భంగా సైనికులకు మద్దతుగా తిరంగా యాత్ర నిర్వహించారు. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని ప్రపంచంలోనే ఉగ్రవాదుల అంతమే మన సంకల్పం పహల్గాం పేరు వింటేనే భారతీయుల్లో కోపం ఉద్వేగం ఉబికి వస్తున్నాయని అటువంటిది భార్య ముందే భర్తను కొడుకు ముందే తండ్రిని చంపేశారని ఈ ఘటనతో మనందరిలో బాధ ఆవేదన ఆవేశం కట్టలు తెంచుకుంటున్నాయని ఆడబిడ్డల నుదుట తిలకం చెరిపి వేసిన ఒక్క ఉగ్రవాది భూమ్మీద ఉండడానికి వీలులేదని ఆపరేషన్ సింధూర్ కు ప్రధాని మోడీ శ్రీకారం చుట్టారని దేశమంతా ప్రతికారముతో రగిలిపోతున్న వేళ ఉగ్రవాదం పోరులో మన రక్షణ దళాలు చూపించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్న దేశమే గర్వించదగ్గ సైనిక దళాలు మనకి ఉండడం అభినందనీయం అని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో సంఘీభావంతో ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సైనిక రక్షణ దళాలకు మద్దతును తెలియజేశారు.

# ఈ నెల 30 నుంచి డీఎస్సీ హాల్‌టికెట్ల జారీ

మెగా డీఎస్సీకి రాష్ట్రవ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. దరఖాస్తుల గడువు గత గురువారం అర్ధరాత్రితో ముగిసింది. దాంతో అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా 39,997 మంది అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి దరఖాస్తు చేయగా అత్యల్పంగా కడప జిల్లా నుంచి 15,812 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేశారు. ఈ నెల 30 నుంచి హాల్‌టికెట్ల జారీకి పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6వ నుంచి జులై 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

# ఆపరేషన్ సింధూర్.. సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ

**●ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ**

**●టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



నందిగామ (చైతన్యరథం): దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటుందని, ఇటీవల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న ఘటనలో పాకిస్థాన్‌కు జవాబు దీటుగా ఇచ్చామని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఉద్ఘాటించారు. శనివారం నాడు ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో కూటమి నేతలతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ అంటూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోదన్నారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికుల వల్లే అది సాధ్యమవుతోందని తెలిపారు. మన పౌరులపై దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టామన్నారు.

# అందరిలో ఒకడు - అందరి కోసం మంత్రి నాదెండ్ల



**●తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**

తెనాలి (చైతన్యరథం): భారతదేశంలో మొట్టమొదటి సారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా శనివారం తెనాలిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు.

స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్‌లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలని మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్‌లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు.

# పలు సిసి, బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్



ద్రాక్షారామ (చైతన్యరథం): సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం ద్రాక్షారామ గ్రామంలో పలు సిసి, బీటి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో గ్రామాలు పట్టణాలలోని రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లన్నింటినీ నూతనంగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎక్కువగా అభివృద్ధి జరిగిందన్నారు. ద్రాక్షారామ గ్రామంలో సుమారు 56 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో పలు సిసి బిటి రోడ్లకు శనివారం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ద్రాక్షారామ గ్రామంలో అడబాల లక్ష్మి ఇంటి నుంచి కేసనకుర్తి వెంకటేశ్వరరావు ఇంటి వరకు, కర్రీ నాగమణి ఇంటి నుండి పాత పబ్లిక్ లెట్రిన్స్, షేక్ మహబూబ్ బాషా ఇంటి నుండి శీలంశెట్టి సుబ్బారావు షాపు వరకు సీసీ రోడ్లు, డ్రైన్లు.. వెల్ల ద్రాక్షారామ పిఆర్ రోడ్డు నుండి ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ , పి ఆర్ బి టి రోడ్డు నుండి డంపింగ్ యార్డ్ వరకు డబ్ల్యూబి యం రోడ్ లను నూతనంగా నిర్మిస్తున్నామన్నారు. పనులు ప్రారంభించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ్యోతి, పి ఆర్ ఏ ఈ యేసు రత్నం, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

**● తెనాలిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎంపీ పెమ్మసాని**



తెనాలి (చైతన్యరథం): గుంటూరు జిల్లా, తెనాలి మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వినతులు స్వీకరించారు. రైతు వారి సమస్యలు, డ్రైన్లు, డొంకలు, రోడ్లు, పారిశుధ్య సమస్యలు తదితర అంశాలపై తెనాలి, కొల్లిపర మండలాల నుంచి ప్రజలు విరివిగా ఈ గ్రీవెన్స్‌లో పాల్గొని వినతులు అందజేశారు. గ్రీవెన్స్‌కు విచ్చేసిన సంబంధిత శాఖ అధికారులతో, ప్రజలు ఇచ్చిన అర్జీలు, సమస్యలపై మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... మీకు ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. సమస్యలపై స్థానిక మంత్రిని, ఎమ్మెల్సీనీ ముందు కలవాలని అక్కడ సమస్య పరిష్కారం లభించకపోతే తనవద్దుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి భూసేకరణ కీలకం : భాష్యం

**●పెదకూరపాడు నియోజకవర్గంలో గ్రామ సభలు నిర్వహణ**



పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి రాజధాని కోసం రెండవ విడత భూ సేకరణపై శనివారం అమరావతి మండలం ఉంగుటూరులో జరిగిన గ్రామసభలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి భూ సేకరణ ప్రక్రియపై రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. రైతులకు భూ సేకరణ విధానాలు, పరిహారాలు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై స్పష్టతనిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి భూ సేకరణ కీలకమని దీనికి రైతుల సహకారం ముఖ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌ఛార్జ్ ఆర్డిఓకుమార్, ఎంపీడీవో పార్వతి, ఎమ్మార్వో దానియేలు, మండల పార్టీ అధ్యక్షులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరులో తిరంగా ర్యాలీ...



గుంటూరు (చైతన్యరథం): ఏపీలో తిరంగా ర్యాలీలు పెద్దఎత్తున నిర్వహించారు. గుంటూరులో ఆపరేషన్ సిందూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారు. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహ ల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గమన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యమని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.

## సైనికులారా సలాం... శ్రీకాళహస్తిలో త్రివర్ణ పతాకం రెపరెపలు




శ్రీకాళహస్తి (చైతన్యరథం): ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తిరంగా యాత్ర నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని దేశ సైన్యానికి సంఘీభావం తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం బేరివారి మండపం నుంచి నాలుగు మాడ వీధులు సాగిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలవాలని, కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో టూరిస్టులపై తీవ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన భారత పౌరులకు, అందుకు ప్రతిగా భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సిందూర్ ఆపరేషన్‌లో ప్రాణాలను కోల్పోయి, అమరులైన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. పహల్గాం వెళ్ళిన టూరిస్టులపై తీవ్రవాదులు 26 మంది టూరిస్టులను, వారి మతాలను అడిగి, విచక్షణారహితంగా కాల్పులు జరిపి, వారి కుటుంబ సభ్యుల ముందే హతమార్చడం హేయనీయమైన చర్యలన్నారు. దీనికి ప్రతిగా భారత ప్రభుత్వం మహిళా అధికారుల నేతృత్వంలో సిందూర్ ఆపరేషన్ చేపట్టి, దేశ సరిహద్దుల్లోని తీవ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిందన్నారు. అంతే తప్ప, పాకిస్తాన్ ప్రజలపై గాని, వారి సైన్యం పైన గాని భారత సైన్యం ఎటువంటి దాడులకు పాల్పడలేదన్నారు. భారతదేశం ఎంత సంయమనం పాటించినప్పటికీ పాకిస్తాన్ దేశం ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా దుందుడుకు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఏది ఏమైనా ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ వెన్నులో ఒణుకు పుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### సంతనూతలపాడులో తిరంగా యాత్ర

సంతనూతలపాడు (చైతన్యరథం): భారత్ జవాన్లకు మద్దతుగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని చీమకుర్తి పట్టణంలో నెహ్రూ నగర్ దగ్గర నుండి బస్టాండ్ సెంటర్ వరకు జాతీయ తిరంగా జెండా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళీనాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎం.ఎం కొండయ్య ఆర్థిక సాయం



చీరాల (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలో చదివి 500లకు పైగా మార్కులు సాధించిన ఐదుగురు పేద విద్యార్థులకు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య ఆర్థిక సాయం చేశారు. శనివారం చీరాల మండలం, వేటపాలెం, ఈపురుపాలెంకు చెందిన పేద విద్యార్థులకు చదవగల సామర్థ్యం ఉన్నా... డబ్బు లేకపోవడంతో చదువులకు దూరకావడం బాధాకరమన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ఐదురుగు విద్యార్థులకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.25వేలు అందజేశారు. చదవగల సామర్థ్యం ఉన్న ఆర్థిక పరిస్థితి సహకరించక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తనవంతు సాయం అందించడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించడానికి మరికొంత మంది ముందుకు వచ్చి ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.సి చైర్మన్ కతరపు జనార్ధన్, గోల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తులాబందు సురేష్, పంచల శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం : ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారని అనంతరం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. అలాగే మొక్కలు కూడా నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన ఇల్లు శుభ్రంగా ఉంటే.. వీధి శు భ్రంగా ఉంటుందని.. వీధి శు భ్రంగా ఉంటే ఊరు శుభ్రంగా ఉంటుందని.. ఊరు శుభ్రంగా ఉంటే రాష్ట్రం శుభ్రంగా ఉంటుందని.. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణ ఆంధ్ర– స్వచంద్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక డ్రైన్ క్లీన్ చేసిన పాపాన పోలేదని.. వీధిలైట్లు పోతే వాటిని కూడా మార్చలేదన్నారు. 2014 నుంచి 19మధ్య కాలంలో మంత్రి నారా లోకేష్ ప్రతి విద్యుత్ పోల్‌కి ఎల్ఈడి లైట్ ఉండేలా చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఈ పది నెలల కాలంలోనే 35 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఈ ఏడాదిలో 100 కోట్లతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ వెంకటనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయితీ సెక్రటరీ ప్రవీణ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురలి, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఓబులపతి, టిడిపి నాయకులు రఘు, మాధవి, అశ్విని, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులారా సలాం : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): సైనికులారా సలాం... భారత మాతాకీ జై అనే నినాదాలతో ముత్తుకూరు మార్మోగియిపోయింది. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముత్తుకూరులో త్రివర్ణ పతాక రెపరెపలాడించి యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సైనికుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని ప్రతిఒక్కరూ కాపాడుకోవాలి

- రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



నెల్లూరు (చైతన్యరథం): పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, విక్రయాలను సైతం అరికట్టాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. నెల్లూరు సిటీ 47 డివిజన్‌లో, గుప్తా సెంటర్ వద్ద స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా మెప్మా గ్రూప్‌తో కలిసి బీట్ ద హీట్ థీమ్‌తో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ధర్మవరం సుబ్బారావు, గణేష్ కుమార్, మెప్మా గ్రూప్ సభ్యులు, పొలిటికల్‌తో కలిసి టెర్రస్ గార్డెనింగ్‌లో భాగంగా పూల మొక్కను నాటారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయలు మార్కెట్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతల పెరుగుదలకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కల్యకుంట్ల భాస్కర్, మెప్మా గ్రూపు సభ్యులు టి.ఉష, సుజాత, వసంత, హనుమాయమ్మ, ఈశ్వరి బాయ్, సిద్ధి కళాచారి, కంచి కృష్ణ, కల్వకుంట సుధా, మునికృష్ణ, మునికుమార్, మునిశేఖర్, మురళిరెడ్డి, వెంకట శేషయ్య, నిమ్మక నాగ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చూపు లేని వారి కోసం నిరంతరం వైద్య శిబిరాలు

- ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి (చైతన్యరథం): చూపులేని వారి కోసం నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వెల్లడించారు. శనివారం కనిగిరిలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కనిగిరిలో జననీ ఛారిటబుల్‌ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరంకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వైద్య శిబిరంలో హాజరైన వారికి బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికీ కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించి, హాజరైనవారితో మాట్లాడి నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తూనే ఉంటానని ఇకపై ప్రతి నెల 3వ శనివారం రోజు ఈ కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. వైద్యుల సేవలను అభినందించారు. వైద్య శిబిరానికి మొత్తం 292 మంది హాజరయ్యారు. దశల వారీగా ఎంపికైన వారిని ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల ద్వారా శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నారు.

## ఒంగోలులో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం చేపట్టిన కూటమి నేతలు

ఒంగోలు (చైతన్యరథం) : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని, కాబట్టి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాలను కూడా శు భ్రంగా ఉంచుకోవాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 20వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోయపాటి హరిబాబు ఆధ్వర్యంలో పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి కేసన శేషమ్మ, పసుపులేటి శ్రీనివాసరావు, నెప్పల సుబ్బరాయుడు, ఎండ్లూరి వీర రాఘవులు, మనం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జోన్-5

(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)

చైతన్యరథం

# జాతీయ భద్రతకు ప్రతి పౌరుడు అండగా ఉండాలి

## ● సైనికులకు సంఘీభావంగా కడపలో తిరంగా యాత్ర చేపట్టిన కూటమి నేతలు

కడప (చైతన్యరథం): నగరంలో తిరంగా ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. జాతీయ భద్రతకు సంఘీభావంగా, మన సైనికుల ధైర్యం, త్యాగం, మరియు దేశ భద్రతను గౌరవించేందుకు ప్రత్యేకంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని పొలిట్‌బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం కడపలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ, జమ్మలమడుగు ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ ద్వారా పాక్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి, దేశ శత్రువులకు గుణపాఠం చెప్పారని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంలో భారత సైనికుల ధైర్యానికి, దేశ భద్రతకు సంఘీభావంగా మువ్వన్నెల జాతీయ పతాకం చేతబట్టి ర్యాలీ కొనసాగింది. జాతీయ భద్రత మన సమిష్టి బాధ్యత. భారత సైనికుల ధైర్యం, త్యాగం ఎప్పుడూ గర్వకారణం. ప్రతి పౌరుడు జాతీయ భద్రతకు అండగా ఉండాలి అని రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



# ఎమ్మిగనూరులో 300 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఉగ్రమూకలను ప్రోత్సహిస్తున్న దాయాది పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఎమ్మెల్యే నేతృత్వంలో పట్టణంలోని శ్రీనివాస సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు 300 అడుగుల జాతీయ జెండాను ఊరేగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జై జవాన్, భారత్ మాతా కీ జై, వందేమాతరం వంటి నినాదాలతో ఎమ్మిగనూరును హోరెత్తించారు. యుద్ధ బరిలోకి దిగిన మూడో రోజే ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ దాడికి తట్టుకోలేక పాకిస్తాన్ కాళ్లబేరానికి వచ్చిందన్నారు. ప్రధాని మోదీ గారు, రాజ్ నాథ్ సింగ్ గారు, ఇతర కీలక అధికారులు మరియు త్రివిధ దళాలు తమ వ్యూహాత్మక నిర్ణయాలతో దాయాదిని తీవ్రంగా దెబ్బకొట్టారని ప్రశంసించారు. తిరంగా యాత్రలో స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, విశ్రాంత సైనికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 65 ఏళ్ల తర్వాత 3గ్రామాలకు పండుగొచ్చింది : పరిటాల సునీత

## ●శ్రీ నసనకోట దుర్గమాంబకు వైభవంగా బోనాల సమర్పణ... ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణం



రాప్తాడు (చైతన్యరథం): 65 ఏళ్ల తర్వాత శ్రీ దుర్గమాంబ జాతరతో 3గ్రామాలకు పండుగ వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలంలోని నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాల్లో నాల్గవ రోజు బోనాల సమర్పణ వైభవంగా సాగింది. మూడు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో అమ్మవారి క్షేత్రం ఒక జనసంద్రాన్ని తలపించింది. నసనకోట, గంగంపల్లి, వెంకటాపురం గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తమ ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చారు. మూడు గ్రామాల ప్రజలు ఒకచోట కలవడంతో ఒక సందడి వాతావరణం కనిపించింది. ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు దుర్గమాంబను కొలుస్తూ బోనాలు సమర్పించారు. నాల్గవ రోజు కార్యక్రమాల్లో కూడా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పరిటాల కుటుంబం నుంచి ఎమ్మెల్యే సునీత కుమార్తె స్నేహలత అమ్మవారికి బోనం సమర్పించారు. అంతకుముందు ఉదయం జాతర మహోత్సవంలో భాగంగా అభయాంజనేయస్వామి విగ్రహానికి 108 విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కలశాలతో విశేష అభిషేకం, పంచామృత అభిషేకం, పంచ సూక్తాది అభిషేకం, సహస్ర క్షీత్ర ఘటాభిషేకం, శతసిద్ర అభిషేకం, గో శృంగార అభిషేకంతో పాటు పూర్ణహారతి కార్యక్రమాలు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. రేపటి రోజు జరిగే కార్యక్రమంతో జాతర మహోత్సవం ముగియనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... దాదాపు ఆరు దశాబ్దాల క్రితం ఇక్కడ జాతర మహోత్సవం జరిగినట్లు గ్రామ పెద్దలు చెబుతుంటారన్నారు. అయితే చాలామంది ఆ జాతరను చూడలేదన్నారు. అందుకే తాను ఎమ్మెల్యే అయ్యాక జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం తలపెట్టినట్లు చెప్పారు.

# భారత సైనికులకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది : పులివర్తి



చంద్రగిరి (చైతన్యరథం): పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ఆనందంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సింధూర్ విజయం సందర్భంగా చంద్రగిరి నూరు జంక్షన్ నుండి టవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలో భారత త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పదవీ విరమణ పొందిన జవాన్లు పాల్గొన్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి ఒక పిరికిపంద చర్య. దాని వ్యతిరేకంగా ఆపేరషన్ సింధూర్‌తో పాక్‌కు దీటుగా బదులిచ్చామన్నారు. శనివారం నియోజకవర్గంలో తిరంగా ర్యాలీ నిర్వహించిన ఆయన... ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై భారత సైన్యానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సింధూరాన్ని తుడిచివేసిన పాక్ చర్యలకు ఆపరేషన్ సింధూరితో గుణపాఠం చెప్పారని, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో టూరిస్టుల మృతి, గాయాల ఘటనను గుర్తు చేశారు. చంపే ముందు హిందువుల పేర్లు అడగటం బాధాకరమని పేర్కొన్నారు. భర్తలను చంపి మహిళల నుదుటి నుండి తిలకాన్ని దూరం చేసిన పాకిస్తాన్ సైనికులకు ఆపరేషన్ సింధూరితో గుణపాఠం చెప్పారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి నేలమట్టం చేశారు. ఈ దాడిలో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. భర్తలను కోల్పోయి సింధూరం దూరమైన మహిళలకు ఆపరేషన్ సింధూర్‌ను అంకితం చేశారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద జరిగిన కాల్పుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన భారత జవాన్ మురళినాయక్ వీరమరణం పొందారు. వీర మరణం పొందిన భారత సైనికులకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు.

# వైసీపీ హయాంలో పనిచేసిన అధికారుల వలన రాష్ట్రానికి తలవంపులు

## ●మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కొందరు అధికారుల వలన రాష్ట్రానికి తలవంపులు తీసుకొచ్చారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు జగన్‌కి ఊడిగం చేయటం వలన ఈరోజు ఊచలు లెక్కపెట్టే పరిస్థితి వచ్చిందని, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ రాజ్యాంగబద్ధంగా పనిచేయకుండా రాజారెడ్డి రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేసి ఈరోజు జైలుబాట పడుతున్నారని అన్నారు. కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని కాపాడాల్సిన అధికారులు జగన్ అడుగులకు మడుగులకు ఒత్తి రాష్ట్రానికి భారతదేశంలోనే చెడ్డపేరు తీసుకొచ్చారని అన్నారు. తండ్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐఏఎస్‌లను భయపెట్టి వాళ్ళ దగ్గర తప్పుడు పనులు చేయించి జగన్ జైలు బాటపట్టించారని అన్నారు. వీటిని నుండి గుణపాఠం నేర్చుకోని కొందరు బ్యూరోక్రాట్లు ఈరోజు జైలు బాట పడుతున్నారు. రాష్ట్రంలో డీజీపీ స్థాయి అధికారి సీతారామాంజనేయులు, అదేవిధంగా ఐఏఎస్ అధికారులు, కేంద్ర సర్వీస్ అధికారులు వాసుదేవరెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డితో పాటు పలువురు జైలు బాట పట్టడం దురదృష్టకరమన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో పనిచేసి ఓఎంసీ కేసులో రాజగోపాల్ నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడటం, జగన్మోహన్‌రెడ్డికి చేసిన పాపాలకి వీళ్లకు కూడా భాగస్వామి ఉండటం వలన అధికారులతో జైల్లు నిండిపోతున్నాయని అన్నారు. ప్రజలకు సహాయం చేయకుండా... అధికారులు వైసీపీ నాయకులకు వంతపాడటం వలన ఈరోజు జైలుకు వెళుతూ, రాష్ట్రానికి తలంపులు తీసుకొస్తున్నారని అన్నారు.

# భారత్ సైనికులకు మద్దతుగా అనంతలో తిరంగా ర్యాలీ

## ● పాల్గొన్న పలువురు కూటమి నాయకులు



అనంతపురం (చైతన్యరథం): ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన భారత సైనికులకు మద్దతుగా అనంతపురంలో శనివారం నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డితో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్ సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎమ్మెస్ రాజు, శ్రావణి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు విద్యార్థులు, మాజీ ఆర్మీ అధికారులు నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుంచి టవర్ క్లాక్ సుభాష్ రోడ్డు మీదుగా సప్తగిరి సర్కిల్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా జెండా సర్కిల్ వరకు సాగింది. అమరవీరులకు జోహార్లు.. భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

# కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



డోన్ (చైతన్యరథం): పట్టణంలో “ఆపరేషన్ సిందూర్” విజయవంతంగా ముగిసిన సందర్భంగా సైనిక దళాలకు మద్దతుగా జాతీయ గౌరవంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా యాత్ర తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. డోన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై, ర్యాలీని ముందుండి నడిపారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ... పహల్గాం అనే పేరు వినగానే ఆ విషాద సంఘటన మనసును కలిచివేస్తుందని, సరిహద్దుల్లో మనకోసంసైనికులు తమ ప్రాణాలను పణంగాపెట్టి దేశాన్ని కాపాడుతున్నారని, వారికి ఇదే నా సెల్యూట్, ఆపరేషన్ సిందూర్ ద్వారా మన దేశం ఎంత ధైర్యంగా ఎదిరించగలదో మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. దేశభక్తిని ప్రతిబింబిస్తూ ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ ర్యాలీకి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యువత, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వయస్సుల వారు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంటిదొంగల అరెస్ట్

## పాక్‌కు కీలక సమాచారం చేరవేత - పోలీసులకు చిక్కిన య్యూట్యూబర్, బ్లాగర్ సహా ఆరుగురు



చండీగఢ్: ఇండియాలోనే ఉంటూ మన శత్రుదేశమైన పాకిస్థాన్‌కు పలువురు కీలక సమాచారం చేరవేస్తున్న ఇంటిదొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్తాన్ తరఫున గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై హర్యానాకు చెందిన మహిళా యూట్యూబర్, బ్లాగర్ జ్యోతి మల్హోత్రాతో సహా ఆరుగురు భారతీయ పౌరులను అరెస్టు చేశారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని అధికారులు శనివారం తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు.

హిస్సార్ ప్రాంతానికి చెందిన జ్యోతి 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని ఆమె లీక్ చేసి పాకిస్థాన్‌కు పంపించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్, ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు, వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ప్లాట్‌ఫాంల ద్వారా పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు తెలిపారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు చెప్పారు.

డానిష్ ఆమెను పాకిస్థాన్ నిఘా ఏజెంట్లకు పరిచయం చేశాడు. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అతడి సూచన మేరకు అలీ అహ్సన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్ వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమె చర్యలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తాయని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో పంజాబ్‌లోని మాలెర్‌కోట్లకు చెందిన ఇద్దరు వితంతువులు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు. భారత సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రదేశాల గురించి సమాచారాన్ని పాకిస్థాన్ పంపినట్లు వారిపై ఆరోపణలు ఉన్నాయి.

పాకిస్థాన్ ఏజెంట్లు వీరికి డబ్బు ఆశ చూపించి వలలో వేసుకున్నారని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పెళ్లి కూడా చేసుకుంటామని తప్పుడు వాగ్దానాలు చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం నిందితులందరినీ విచారిస్తున్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత భద్రతా సంస్థలు మరింత అప్రమత్తంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహిస్తున్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వీరి గురించి తెలిసింది.

**విద్యార్థి అరెస్ట్**

కాగా.. అరెస్టయిన వారిలో పాటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ఢిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్ బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్పూర్ కారిడార్ ద్వారా పాక్ కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పాటియాలా మిలిటరీ కంటోన్మెంటుకు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.

## పాక్‌ను ఎండగట్టేందుకు విదేశాలకు దౌత్య బృందాలు

**- ఎంపీల సారథ్యంలో ఏడు బృందాలను ప్రకటించిన కేంద్రం**
**- కాంగ్రెస్ వద్దన్నా శశిథరూర్‌కు అవకాశం**

న్యూఢిల్లీ: ఉగ్రవాదుల బండారాన్ని బయటపెట్టేందుకు, పాకిస్థాన్ పాల్పడుతున్న ఉగ్రకుట్రల్ని విశదీకరించేందుకు భారత ప్రతినిధులను విదేశాలకు మోదీ సర్కార్ పంపుతోంది. ఇందుకోసం 7 అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ టీమ్‌లకు నేతృత్వం వహించే ఎంపీల పేర్లను కూడా ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన ఏడు ప్రతినిధుల బృందాలకు ఏడుగురు పార్లమెంట్ సభ్యులు సారథ్యం వహించనున్నారు. ఈ విషయంపై విపక్షాలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. కాంగ్రెస్ నుంచి శశిథరూర్, బీజేపీ నుంచి రవిశంకర్ ప్రసాద్, జేడీయూ నుంచి సంజయ్ కుమార్ ఝా, బీజేపీ నుంచి బైజయంత్ పాండా, డీఎంకే నుంచి కనిమొళి, ఎన్‌సీపీ నుంచి సుప్రియా సూలే, శివసేన నుంచి శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే పేర్లను ప్రకటించారు. అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్, రష్యా ప్రతినిధి బృందానికి కనిమొళి, ఆఫ్రికా ప్రతినిధి బృందానికి శ్రీకాంత్ షిండే, గల్ఫ్ దేశాలకు రవి శంకర్ ప్రసాద్ నేతృత్వం వహిస్తారు. ఏడు ప్రతినిధి బృందాలలో నాలుగింటికి అధికార ఎన్డీయే, మూడింటికి విపక్ష ఇండియా కూటమి సారథ్యం వహించనున్నాయి. ఒక్కో డెలిగేషన్ సుమారు ఐదు దేశాల్లో పర్యటిస్తుందని, ప్రతి టీమ్‌తోనూ పలువురు ప్రముఖ దౌత్యవేత్తలు ఉంటారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వీరు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు.

1 ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సింధూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్ర దాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం



**కాంగ్రెస్ వద్దన్నా థరూర్‌కు అవకాశం**

పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించేందుకు పలువురు ఎంపీలు కావాలని, వాళ్ల పేర్లతో కూడిన లిస్ట్‌ను పంపాలంటూ కాంగ్రెస్ పార్టీని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరారు. దీంతో నలుగురు ఎంపీలతో కూడిన జాబితాను శనివారం కాంగ్రెస్ పంపించింది. ఇందులో ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోయ్, సయ్యద్ నసీర్ హుస్సేన్, రాజా బ్రార్ ఉన్నారు. అయితే లిస్ట్‌లో పక్కాగా ఉంటుందని భావించిన శశిథరూర్ పేరు మాత్రం లేదు. ఇది జరిగిన కొద్దిసేపటికే ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను కేంద్రం ప్రకటించింది. ఇందులో కాంగ్రెస్ నుంచి శశిథరూర్ పేరు ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. కాంగ్రెస్ పార్టీ పంపిన జాబితాలో థరూర్ పేరు లేకపోయినా ఆయన పేరును కేంద్రం ప్రకటించడం, విదేశానికి పంపనున్నట్లు వెల్లడించడం హాట్ టాపిక్‌గా మారింది. అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించనున్నారు.

ముంబయి విమానాశ్రయంలో

## ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదులు అరెస్ట్




ముంబయి: పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతున్న నేపథ్యంలో ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు అనుమానిత ఐసిస్ ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హాఖాన్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023 లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రువైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరి కోసం గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్ తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు అధికారులు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్ కు బాంబు తయారీ శిక్షణ వర్క్ షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది.

కాగా రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్–పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు.

## తుర్కియేలో డెస్టినేషన్ వెడ్డింగ్‌లు రద్దు

**- భారత జంటల నిర్ణయం**



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌కు వంత పాడిన తుర్కియేకు భారత్ నుంచి సెగ గట్టిగానే తగులుతోంది. మనతో వాణిజ్యం, పర్యాటక పరంగా ఆ దేశ జేబుకు పెద్ద చిల్లే పడనుంది. గత కొంతకాలంగా భారత డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు కేంద్రంగా ఉంటున్న తుర్కియేలో ఇప్పుడు పెళ్లిళ్ల సందడి ఆగిపోనుంది. ఫలితంగా దాదాపు 30 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని ఆ దేశం కోల్పోనుంది. ఈ మధ్య 'డెస్టినేషన్ వెడ్డింగ్ ట్రెండ్ విపరీతంగా పెరుగుతోంది. ఇందులో తుర్కియే ఆకర్షణీయమైన ప్రదేశంగా మారింది, అక్కడి ఇస్తాంబుల్ ప్యాలెస్‌లు, తీర ప్రాంతాలు కాబోయే జంటలను ఆకట్టుకోవడంతో గత కొన్నేళ్లుగా భారత్ నుంచి ఆ దేశానికి వెళ్లి పెళ్లి చేసుకునే వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. 2018లో మన దేశం నుంచి 13 జంటలు అక్కడ వివాహం చేసుకోగా.. గతేడాది ఆ సంఖ్య ఏకంగా 50కి చేరింది. భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తుర్కియేకు వెళ్లేవారితో ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోందని ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ వెల్లడించారు. సగటున ఒక్కో వివాహానికి అయ్యే ఖర్చు 3 మిలియన్ డాలర్లకు పైనే ఉంటుంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.25 కోట్లకు పైనే. ఇంకాస్త ఆర్భాటంగా చేసుకుంటే 8 మిలియన్ డాలర్ల (రూ.68 కోట్లు) వరకు ఖర్చవుతుందని అక్కడి గణాంకాలు చెబుతున్నాయి. ఇక, పెళ్లికి వచ్చే అతిథుల స్థానిక పర్యటనలతో తుర్కియేకు మరింత ఆదాయం సమకూరుతోంది.

అయితే, ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతలతో భారత్‌లో బాయ్‌కాట్ తుర్కియే పేరిట నిరసన మొదలైంది. ఇప్పటికే 2000 మంది టూరిస్టులు ఆ దేశానికి తమ పర్యాటక యాత్రలు రద్దు చేసుకున్నారు. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం ఈ ఏడాది తుర్కియేలో భారత్ నుంచి 30 జంటలు వివాహం చేసుకునేందుకు షెడ్యూల్ చేసుకున్నాయి. తాజా వివాదంతో ఆ జంటలు ప్రత్యామ్నాయ వేదికను ఎంచుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీంతో తుర్కియే దాదాపు 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.770 కోట్లు) మేర ఆదాయం కోల్పోనుందని నిపుణులు చెబుతున్నారు.

సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో తుర్కియే బహిరంగ మద్దతు ప్రకటించింది. దీంతో భారత్‌లోని అన్ని వర్గాలు మండిపడుతున్నాయి. ఆ దేశంతో వాణిజ్య సంబంధాలు నెమ్మదినెమ్మదిగా తెంచుకుంటున్నాయి. ఇప్పటికే పండ్ల వ్యాపారాలు, ఆభరణాల వర్తకులు తుర్కియే నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నాయి. ఆ దేశ కంపెనీలతో సంబంధాలు వద్దని అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) నిర్ణయించింది.

# భారత్ క్షిపణుల దెబ్బ
# మా ఎయిర్ బేస్‌లకు తగిలింది

## - పాక్ ప్రధాని అంగీకారం




పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్‌తో శత్రు దేశం పాకిస్థాన్ వణికిపోయింది. మన మిలిటరీ దాడులు ఆ దేశ వైమానిక దళాన్ని చావుదెబ్బ కొట్టాయి. శత్రువుల కీలక వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇన్నాళ్లూ బుకాయిస్తూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమ వైమానిక స్థావరాలకు గట్టిగానే తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ షెహబాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు. మే 9-10 మధ్య రాత్రి సమయంలో రావల్పిండిలోని నూర్ ఖాన్ సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఆ రోజు తెల్లవారుజామున ప్రార్ధనలు ముగించుకుని ఈత కొట్టేందుకు వెళ్లా. నా దగ్గరున్న సెక్యూర్డ్ ఫోన్ రెండు సార్లు మోగింది. ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ లైన్లో ఉన్నారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని చెప్పారు. వాటిని ఎదుర్కొనేందుకు వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు చైనా యుద్ధ విమానాలను కూడా వినియోగిస్తోందని మునీర్ తెలిపారని షెహబాజ్ వివరించారు. అయితే, భారత్‌పై పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు కూలిపోయిన విషయాన్ని మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం.

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడి చేసింది. దీంతో న్యూఢిల్లీ ప్రతిదాడికి దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్రాలలోని నూర్‌ఖాన్ ఎయిర్ బేస్‌తో పాటు సర్గోదా, భోలారీ వైమానిక స్థావరాలున్నాయి. దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో బయటికొచ్చింది. పాక్ వాయుసేనకు చెందిన దాదాపు ఐదోవంతు మౌలిక వసతులు, ఫైటర్ జెట్లు భారత్ దాడిలో ధ్వంసమైనట్లు సమాచారం.

# భారత్, పాక్ మధ్య చర్చలు జరగాలి: రష్యా



భారత్, పాకిస్థాన్ మధ్య శాంతి చర్చలు జరగాలని రష్యా సూచించింది. భారత్-పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఇరుదేశాలు పరస్పర చర్చలు జరపాలని ఇప్పటికే అమెరికా, చైనాలు సూచించాయి. తాజాగా రష్యా సైతం ఇదే సలహా ఇచ్చింది. ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్ -పాక్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం.. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ.. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్, పాక్ ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కోరుకుంటున్నారని తెలిపింది.

భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాకిస్థాన్‌కే అని తెగేసి చెప్పిన చైనా కూడా.. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఈ విషయంపై భారత్ స్పందిస్తూ.. పాకిస్థాన్తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, ఉగ్రవాదంపై మాత్రమే చర్చలుంటాయని స్పష్టం చేసింది. మరో వైపు భారత్ చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. శాంతి కోసం దీనిని ప్రతిపాదిస్తున్నామని, అయితే కాశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు.

## ఇటలీ ప్రధానికి మోకాళ్లపై కూచుని అల్బేనియా ప్రధాని స్వాగతం



ఇటలీ ప్రధానికి అల్బేనియా ప్రధాని వినూత్న రీతిలో ఆత్మీయంగా స్వాగతం పలికి అబ్బురపరిచారు. అల్బేనియా రాజధాని టిరానాలో ఐరోపా రాజకీయ కమ్యూనిటీ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు హాజరయ్యారు. అయితే, ఈ సదస్సుకు విచ్చేసిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అల్బేనియా దేశాధినేత ఎడీ రమా స్వాగతం పలికిన తీరు ఆసక్తికరంగా మారింది. మోకాలిపై కూర్చొని ఎడీ ఆమెను ఆహ్వానించారు. మెలోని కారు దిగి వేదిక వద్దకు వస్తుండగా.. అల్బేనియా ప్రధాని ఎడీ మోకాలిపై కూర్చొని చేతులు జోడించి నమస్కారం చెబుతూ స్వాగతం పలికారు. వర్షంలోనూ ఆయన పలికిన ఈ ఆత్మీయ. ఆహ్వానానికి మెలోని సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కాగా.. మెలోనీ తన ఇటాలియన్ సిస్టర్ అని చెప్పే ఎడీ రమా ఆమె ఎప్పుడు కన్పించినా సరే ఇలాగే పలకరిస్తారు. ఈ ఏడాది జనవరిలో మెలోని పుట్టినరోజు నాడు ఓ సదస్సులో కలిసిన ఎడీ.. ఆమెకు మోకాలిపై కూర్చొని స్కార్ఫ్‌ను కానుకగా ఇచ్చారు. ఇటాలియన్ భాషలో ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అప్పుడు కూడా వీరి వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టింది.

## ఉక్రెయిన్, రష్యా శాంతి చర్చలు విఫలం

ఊహించిందే జరిగింది. ఇస్తాంబుల్ వేదికగా రష్యా, ఉక్రెయిన్ మధ్య శుక్రవారం జరిగిన ముఖాముఖి శాంతి చర్చలు ఫలించలేదు. తుర్కియే మధ్యవర్తిత్వంలో ఆ రెండు దేశాల ప్రతినిధుల భేటీ రెండు గంటల కంటే తక్కువ సమయంలోనే ముగిసింది. తమకు ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాని కొత్త డిమాండ్లను రష్యా ప్రతిపాదించడమే చర్చలు విఫలమవడానికి కారణమని ఉక్రెయిన్ ఆరోపించింది. తాజా చర్చల్లో ఉక్రెయిన్ బృందానికి రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్, రష్యా బృందానికి దేశాధ్యక్షుడి ప్రతినిధి వ్లాదిమిర్ మెదిన్‌స్కీ నేతృత్వం వహించారు. 2022లో యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో ఈ రెండు దేశాలు ముఖాముఖి శాంతి చర్చలు జరిపాయి. ఆ తర్వాత మళ్లీ నేరుగా చర్చలు సాగించడం ఇదే తొలిసారి. యుద్ధం ముగింపు దిశగా ఈ భేటీలో గణనీయ పురోగతి సాధించాలని, పలు కీలక సమస్యలను పరిష్కరించుకోవాలని తాము భావించామని ఉక్రెయిన్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే గతంలో చర్చించని, తమకు అంగీకార యోగ్యం కాని పలు డిమాండ్లను భేటీలో రష్యా ప్రతిపాదించిందని ఆరోపించారు. ఉక్రెయిన్ లోని పలు ప్రాంతాల నుంచి తమ సేనలు నిష్క్రమించాలన్న రష్యా డిమాండ్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు. చర్చలు విఫలమవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి డిమాండ్లు చేసిందని విమర్శించారు.

# వలసదారులను బలవంతంగా పంపిచొద్దు

**- అమెరికా సుప్రీంకోర్టు తీర్పు**

**- తీవ్రంగా స్పందించిన అధ్యక్షుడు ట్రంప్**

వలసదారుల బహిష్కరణ కేసులో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. దేశంలో ఆక్రమంగా ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్‌ను బహిష్కరించేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుతగలడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా ఒక పోస్టు పెట్టారు. మన దేశంలోకి చట్టవిరుద్ధంగా వచ్చిన వారిని బలవంతంగా పంపడానికి అనుమతించబోమని సుప్రీంకోర్టు ఇప్పుడే తీర్పునిచ్చింది. వారిలో అనేకమంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, నేరస్థులు ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వారిని చట్టబద్దంగా దేశం నుంచి పంపించేందుకు చాలా సంవత్సరాలు పడుతోంది. ఈలోపు వారు దేశంలో అనేక నేరాలకు పాల్పడతారు. ఇది అమెరికన్లకు హాని కలిగిస్తుంది. కోర్టు తీర్పు



మరింతమంది నేరస్థులను మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రోత్సహిస్తున్నట్లే అవుతోంది. వారు ఇక్కడికి వచ్చి విధ్వంసం సృష్టిస్తారు. గత అధ్యక్షుడు జో బైడెన్ లక్షలాది మంది నేరస్థులను అక్రమంగా మన దేశంలోకి రావడానికి అనుమతించారు. వారిని బయటకు పంపిచేందుకు మాత్రం మనం సుదీర్ఘమైన చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని కోర్టు చెబుతోందంటూ ట్రంప్ తప్పుబట్టారు. మన దేశాన్ని రక్షించడానికి ప్రయత్నించిన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది అమెరికాకు చెడ్డ, ప్రమాదకరమైన రోజు అని ట్రంప్ పేర్కొన్నారు. 1798 నాటి ఏలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను వినియోగించి అమెరికాలో ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్‌ను బహిష్కరించాలని ట్రంప్ ప్రయత్నించారు. ఈ చర్యలకు అక్కడి సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. వారి బహిష్కరణను చట్టబద్ధంగా సవాలు చేయడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని సుప్రీం తీర్పునిచ్చింది. దీనిపైనే ట్రంప్ తాజాగా స్పందించారు.

### వలసదారులతో ట్రంప్ చెలగాటం

వలసదారులతో ట్రంప్ చెలగాటమాడుతున్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అయితే అలాంటివారు అమెరికా పౌరసత్వం పొందడానికి ప్రభుత్వం ఓ అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ఎన్నడూ లేనివిధంగా ఓ రియాలిటీ షో ఏర్పాటుచేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ అంశం పరిశీలనలో ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. అయితే.. పరిశీలన దశలో ఉన్న ఈ ప్రతిపాదన ఇంకా ఆమోదం కానీ, తిరస్కరణ కానీ పొందలేదు. ఇప్పటివరకు ఉన్న విధి, విధానాలను భిన్నంగా వ్యవహరించాలనుకుంటున్నామని ప్రజావ్యవహారాల విభాగం వెల్లడించింది. ఈ ప్రతిపాదిత షోలో పోటీదారులు అమెరికాపై తమ దేశభక్తిని చాటుకునేలా పోటీలు ఉంటాయని తెలుస్తోంది.

ఎల్లిస్ ఐలాండ్లో జరిగే ఈ షోలో ఎపిసోడ్‌కు ఒకరిని చొప్పున ఎలిమినేట్ చేసే అవకాశం ఉంది. విజయం సాధించిన వారికి అమెరికా పౌరసత్వం లభించే అవకాశం ఉంటుంది. ట్రంప్ ప్రభుత్వం వివిధ వర్గాలకు చెందిన వలసదారులకు తాత్కాలిక రక్షణ హోదా (టీపీఎస్)ను రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ షో గురించి వార్తలు వస్తున్నాయి. యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అసాధారణ పరిస్థితుల వల్ల సురక్షితంగా స్వదేశానికి తిరిగి వెళ్లలేని విదేశీ పౌరుల కోసం టీపీఎస్ మంజూరుచేస్తుంటారు.




## వర్షంతో ఆర్‌సీబీ-కేకేఆర్ మ్యాచ్ రద్దు..

# ప్లే ఆఫ్స్ నుంచి కేకేఆర్ ఔట్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో మ్యాచ్ వర్షార్పణమైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మధ్య బెంగళూరు వేదికగా శనివారం జరగాల్సిన మ్యాచ్ టాస్ పడకుండానే రద్దయ్యింది. కుండపోత వర్షం కారణంగా మ్యాచ్ నిర్వహించలేని పరిస్థితి ఏర్పడటంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేసి ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. దాంతో ఆర్‌సీబీ 17 పాయింట్స్‌తో టేబుల్ టాపర్‌గా నిలిచి ప్లే ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరోవైపు కేకేఆర్ ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. ఆ జట్టు ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధించినా ప్లే ఆఫ్స్ చేరలేని పరిస్థితి ఏర్పడింది. వారం రోజుల విరామం తర్వాత ఐపీఎల్ 2025 మ్యాచ్‌ను ఆస్వాదించాల‌ని భావించిన అభిమానులకు తీవ్ర నిరాశే ఎదురైంది. భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025ను బీసీసీఐ వారం పాటు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గడంతో టోర్నీ తిరిగి శనివారం ప్రారంభమైంది. కానీ ఐపీఎల్ రీస్టార్ట్‌లో తొలి మ్యాచ్ వర్షంతో తుడిచిపెట్టుకుపోయింది. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీకి ఘనంగా వీడ్కోలు పలకాలని ఈ మ్యాచ్‌కు వైట్ జెర్సీల్లో హాజరైన ఆర్‌సీబీ ఫ్యాన్స్ కూడా నిరాశగా ఇంటిబాట పట్టారు.




**ఆర్‌సీబీ టాప్..**

చిన్నస్వామి స్టేడియంలో అధునాతన డ్రైనేజీ వ్యవస్థ ఉన్నా.. వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆర్‌సీబీ 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు ఓ మ్యాచ్ రద్దుతో 17 పాయింట్స్‌తో పాయింట్స్ టేబుల్‌లో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఆర్‌సీబీ టాప్-2 ప్లేస్‌లో నిలవాలంటే చివరి రెండు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఒక్క మ్యాచ్ గెలిచినా రెండో ప్లేస్ ఖాయమవుతోంది.

**కేకేఆర్ ఔట్..**

కేకేఆర్ 13 మ్యాచ్‌ల్లో 5 విజయాలు, రెండు మ్యాచ్‌ల రద్దుతో 12 పాయింట్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఆఖరి మ్యాచ్ గెలిచినా కేకేఆర్ ఖాతాలో 14 పాయింట్స్ ఉంటాయి. కాబట్టి టోర్నీలో ముందడుగు వేయలేని పరిస్థితి.




# ధోని అభిమానులకు శుభవార్త..

### రిటైర్మెంట్‌పై కీలక అప్‌డేట్

గత 2 సీజన్లుగా ఐపీఎల్ నుంచి ఎంఎస్ ధోని రిటైర్మెంట్ గురించి చాలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతాడని అభిమానులు అనుకున్నప్పుడల్లా ధోని మళ్లీ ఆడుతూ అందరినీ అలరిస్తున్నాడు. ఎంఎస్ ధోని ఐపీఎల్ 2025లో ఆడటమే కాకుండా చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కూడా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. తాజాగా ఎంఎస్ ధోని రిటైర్మెంట్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది.

**ధోని ఐపీఎల్ 2026లో కూడా ఆడతాడా?**

ఓ నివేదిక ప్రకారం.. ధోని కొన్ని నెలల తర్వాత తన రిటైర్మెంట్ గురించి నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. కానీ అలా సీఎస్కే జట్టులో ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించడం కొంచెం కష్టమే. దీని వల్ల ఎంఎస్ ధోని ప్రస్తుతం జట్టును వదిలి వెళ్లలేదు. నిజానికి చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో యువ ఆటగాళ్లు ఉండాల్సిన అవసరం ఇంకా ఉంది. ఈ పరిస్థితిలో వికెట్ కీపర్, ఫినిషర్, గైడ్‌గా ధోని సీఎస్కే జట్టులో ఉండడం చాలా అవసరం.

**ఐపీఎల్ 2025లో చెత్తగా రాణించిన సీఎస్కే**

ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. ప్రారంభ మ్యాచ్‌లలో రుతురాజ్ గైక్వాడ్ సీఎస్కే కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ గాయం కారణంగా గైక్వాడ్ మొత్తం టోర్నమెంట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. దీని తర్వాత కెప్టెన్సీని మరోసారి ఎంఎస్ ధోనికి అప్పగించారు. అయినప్పటికీ కూడా జట్టు ప్రదర్శన మెరుగుపడలేదు. ఐపీఎల్ 2025లో సీఎస్కే 12 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఆ జట్టు 9 మ్యాచ్‌ల్లో ఓడిపోగా.. మూడింటిలో మాత్రమే విజయం సాధించింది. ప్రస్తుతం సీఎస్కే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది.

**2023లో చివరి టైటిల్ గెలుచుకున్న సీఎస్కే**

ఎంఎస్ ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. చివరిసారిగా 2023లో సీఎస్కే ఐపీఎల్ టైటిల్ ను గెలుచుకుంది. ఇదిలా ఉండగా.. ఎంఎస్ ధోని కెప్టెన్సీలోను సీఎస్కే జట్టును గుజరాత్ టైటాన్స్ ఓడించడంతో గత సీజన్‌లో సీఎస్కే జట్టు ప్లేఆఫ్‌కు చేరుకోలేకపోయింది.

# ఇంగ్లాండ్ టూర్‌కు భారత్-ఏ జట్టు ప్రకటించిన బీసీసీఐ

*- కోచ్‌గా భారత మాజీ క్రికెటర్ హృషికేశ్ కనిత్కర్*

ఇంగ్లాండ్ పర్యటనకు 20 మంది సభ్యులతో కూడిన ఇండియా-ఏ జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) శుక్రవారం ప్రకటించింది. ఈ పర్యటనలో ఇండియా-ఏ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ పర్యటనకు భారత మాజీ క్రికెటర్ హృషికేశ్ కనిత్కర్‌ను టీమిండియా కోచ్‌గా నియమించారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు గొప్ప అవకాశంగా ఉంటుంది. ఇంగ్లాండ్ సవాలుతో కూడిన పరిస్థితులు వారికి భవిష్యత్‌లో అవకాశాలను కల్పించనున్నాయి.

హృషికేశ్ కనిత్కర్ ఇండియా-ఏ జట్టుకు కోచ్ కావడం గురించి ఓ సీనియర్ జర్నలిస్ట్ వెల్లడించారు. బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు హృషికేశ్ కనిత్కర్ గురించి మాట్లాడుతూ… ఆయనకు ఆటగాళ్లతో కలిసి పనిచేయడంలో మంచి అనుభవం ఉందని చెప్పుకొచ్చారు. కనిత్కర్ వ్యూహాత్మక ఆలోచన జట్టుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. హృషికేశ్ కనిత్కర్ కోచింగ్ ఇంగ్లాండ్ పరిస్థితులలో భారత ఆటగాళ్లకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు.

భారత్ తరఫున చాలా మ్యాచ్‌లు ఆడిన హృషికేశ్ కనిత్కర్

భారత్ తరఫున రెండు టెస్టులు, 34 వన్డేలు ఆడిన హృషికేశ్ గత కొన్ని సంవత్సరాలుగా మహిళల క్రికెట్‌లో కోచ్‌గా ముఖ్యమైన పాత్ర పోషించారు. హృషికేశ్ కనిత్కర్ 2023 టీ20 ప్రపంచ కప్‌లో భారత మహిళల జట్టుతో బ్యాటింగ్ కోచ్‌గా కూడా పని చేశాడు. హృషికేశ్ కనిత్కర్ శిక్షణలో, క్రీడాకారుల సాంకేతికత, మానసిక బలంలో అద్భుతమైన మెరుగుదల కనిపించింది.




2025 జూన్-జులైలో ఇండియా ఏ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు ప్రతిపాదించబడింది. దీనిలో జట్టు నాలుగు రోజుల మ్యాచ్‌లు, పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడాలి. ఈ పర్యటన లక్ష్యం యువ ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్ స్థాయికి సిద్ధం చేయడం. హృషికేశ్ కనిత్కర్ కోచ్‌గా ఉండటంతో ఈ పర్యటనలో భారత యువ జట్టు అద్భుతంగా రాణిస్తుందని, సీనియర్ జట్టులో స్థానం సంపాదించడానికి బలమైన అడుగు వేస్తుందని భావిస్తున్నారు.

ఇంగ్లాండ్ పర్యటనకు ఇండియా-ఏ వివరాలు..

అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురేల్(వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముకేష్ కుమార్, ఆకాష్ దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్ పాండే, హర్ష్ దూబే.

ఇండియా ఏ జట్టు పూర్తి షెడ్యూల్

మే 30-జూన్ 2 : ఇంగ్లాండ్ లయన్స్ వర్సెస్ ఇండియా ఏ, కాంటర్బరీ.

జూన్ 6-జూన్ 9: ఇంగ్లాండ్ లయన్స్ వర్సెస్ ఇండియా ఏ, నార్తాంప్టన్.

జూన్ 13-జూన్ 16: ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లు, బెకెన్‌హామ్.

# చిరు, అనిల్ సినిమాలో హీరోయిన్ నయన్


మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయా వార్తలను నిజం చేస్తూ తాజాగా హీరోయిన్‌ను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది.

'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు, నయన్ కాంబినేషన్లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరుతో (శంకర్ వరప్రసాద్ పాత్రలో) నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు, 'విశ్వంభర'లో నటిస్తున్న చిరంజీవి.. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే.






# రేసింగ్ సీజన్ ఉంటే సినిమాలకు దూరం



ఓవైపు సినిమాలు.. మరోవైపు కారు రేసులతో ఫుల్ బిజీగా సమయాన్ని గడుపుతున్నారు తమిళ అగ్ర నటుడు అజిత్. ఆయన హీరోగా నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఇటీవల విడుదలై అభిమానులను అలరించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అజిత్ తన తదుపరి ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. అంతేకాకుండా, రేసింగ్‌లో పాల్గొనడం పైనా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సినిమా, రేసింగ్.. ఈ రెండింటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నానని తనకు అర్థమైందన్నారు. అందుకే తాను, రేసింగ్ సీజన్ ఉన్నప్పుడు సినిమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. రేసింగ్ అంటే నాకెంతో ఇష్టం. రేసింగ్‌కు ఫిట్నెస్ ఎంతో అవసరం. చాలా రోజుల తర్వాత కార్ల రేస్ పై దృష్టి పెట్టినప్పుడు ముందు శారీరకంగా మారాలని అర్థమైంది. స్విమ్మింగ్, సైక్లింగ్‌తో పాటు ఇతర వర్కౌట్లు, డైట్ చేశా. గత ఎనిమిది నెలల కాలంలో సుమారు 42 కిలోల బరువు తగ్గా. రేసింగ్ - సినిమా ఒకే సమయంలో ఉంటే ఆ రెండింటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నా. దానివల్ల ఎన్నో ఎత్తుపల్లాలు చూడాల్సి వచ్చింది. రేసింగ్ సీజన్ ఉన్నప్పుడు సినిమాలకు కాస్త దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. రేసింగ్ చేస్తున్న సమయంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. నిజం చెప్పాలంటే, నా సినిమాల్లో స్టంట్స్ నేనే చేస్తా. దానివల్ల నాకెన్నో సర్జరీలు జరిగాయి. అలా అని, యాక్షన్ సినిమాలు వదిలేయలేను కదా. అదేవిధంగా ప్రమాదాలు జరిగాయని రేసింగ్‌కు దూరం కాలేను. నా దృష్టిలో ఈ రెండూ ఒకే లాంటవని అజిత్ వివరించారు. తన తదుపరి ప్రాజెక్ట్ నవంబర్‌లో మొదలుకానుందని చెప్పారు. వచ్చే ఏడాది వేసవికి దానిని విడుదల చేస్తామని తెలిపారు.

ఇటీవల అజిత్ పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. రేసింగ్ విషయానికి వస్తే.. జనవరిలో జరిగిన 24 హెచ్ దుబాయ్ కారు రేసింగ్‌లో అజిత్ పాల్గొన్నారు. ఆ పోటీల్లో అజిత్ టీమ్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటలీలో జరిగిన 12 హెచ్ రేస్‌లోనూ మూడో స్థానం దక్కించుకుంది. బెల్జియంలో నిర్వహించిన స్పా-ఫ్రాన్కోర్చాంప్స్ సర్క్యూట్లో ఆయన టీమ్ ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

# లైగర్ తరువాత ఎంతో మారా..



'కింగ్డమ్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు విజయ్ దేవరకొండ. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఫిలింఫేర్ మ్యాగజైన్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'లైగర్' తర్వాత తాను ఎంతో మారానని అన్నారు. దర్శకులు నాగ్ అశ్విన్, సందీప్ రెడ్డి వంగా అంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతానికి జీవిత భాగస్వామి గురించి పెద్దగా ఆలోచించడం లేదన్నారు.

దర్శకుడు పూరీ జగన్నాథ్ అంటే నాకెంతో ఇష్టం. ఆయనతో ఎప్పటికైనా సినిమా చేయాలనుకునేవాడిని. 'లైగర్'తో ఆ కల నెరవేరింది. కథ విన్నప్పుడు అద్భుతంగా అనిపించింది. కాకపోతే అనుకున్న ఫలితాన్ని సాధించలేకపోయాం. మా కాంబోలో హిట్ రాలేదనే బాధ ఉంది. ఆ సినిమా నాకెన్నో పాఠాలు నేర్పింది. నన్నెంతో మార్చింది. నాగ్ అశ్విన్, సందీప్ రెడ్డి వంగా, తరుణ్ భాస్కర్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. వారి విజయాలను నేనూ సెలబ్రేట్ చేసుకుంటా. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన అన్ని సినిమాల్లో నేను నటించా. నన్ను తన లక్కీ స్టార్‌గా భావిస్తాడు. నాకు తొలి విజయాన్ని అందించిన దర్శకుడు ఆయనే. ఆయనతో వర్క్ చేయడానికి ఎప్పుడూ ముందుంటా. ఆయన ఎంతో మంచి వ్యక్తి అని విజయ్ దేవరకొండ చెప్పారు.

అనంతరం ఆయన పెళ్లి, రష్మిక గురించి మాట్లాడారు. "రష్మికతో ఇంకా ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉంది. ఆమె ఎంతో మంచి వ్యక్తి. అందమైన నటి. ప్రస్తుతం జీవిత భాగస్వామి గురించి పెద్దగా ఆలోచించడం లేదు. కానీ ఏదో ఒక రోజు తప్పకుండా పెళ్లి చేసుకుంటా" అని వివరించారు. మీ జీవిత భాగస్వామికి కావాల్సిన లక్షణాలు రష్మికలో ఉన్నాయా? అని విలేకరి ప్రశ్నించగా.. "మంచి మనసు ఉన్న అమ్మాయి ఎవరైనా ఫర్వాలేదు" అని బదులిచ్చారు. 'కింగ్డమ్' చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. జులై 4న ఈసినిమా విడుదల కానుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక.

# భారీస్థాయిలో 'కన్నప్ప' రిలీజ్..



కన్నప్పను భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నట్లు నటుడు మంచు విష్ణు తెలిపాడు. ఆయన నటించి, నిర్మిస్తున్న చిత్రం కన్నప్ప. 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్ లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌కు థ్యాంక్స్ చెప్పాలని విష్ణు అన్నారు.

తన తండ్రి మోహన్‌బాబు సంతోషమే తనకు ముఖ్యమన్నారు. నటుడు మంచు విష్ణు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డుకు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తిలోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. ఒకవేళ అలా చెడ్డ పేరు తీసుకొస్తే.. ఆ రోజు నేను ఒక కుమారుడిగా బతికినా ఒకటే. చనిపోయినా ఒకటే. నేనంటూ ఉన్నంతవరకూ ఆయన సంతోషంగా ఉండాలి. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. శివ ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్ ఉండగలుగుతున్నాను.

నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్ లాంటివాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్ గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను.